ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 17, 2015,

ఇరవై మూడవ సమావేశం, సంపుటం–2, నంబరు–7,

**TUESDAY, THE 17th DAY OF MARCH, 2015,**

**TWENTY THIRD SESSION, VOLUME - 2, NO.7,**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## మంగళవారం, మార్చి 17, 2015.

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం – వాయిదా తీర్మానాలు

(2) సభా సమక్షంలో ఉంచే పత్రం

(3) అర్జీ సమర్పణ

(4) స్వర్గీయ శ్రీ డి. రామానాయుడుగారి మృతి పట్ల సంతాప తీర్మానం

(5) 2015–16 సంవత్సరపు వార్షిక బడ్జెటుపై సాధారణ చర్చ కొనసాగింపు.

---

# ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
# TUESDAY, THE 17th DAY OF MARCH, 2015.

(THE HOUSE ASSEMBLED AT 10.00 a.m.)
(HON'BLE DEPUTY CHAIRMAN IN THE CHAIR)

* * *

## (1) వాయిదా తీర్మానాలు

MR. DEPUTY CHAIRMAN: Today, I have received two Adjournment Motions.

1. The first Adjournment Motion given notice of by Sri P.J. Chandrasekara Rao Garu regarding the agitation of Anganwadi Workers in the State has been disallowed.

2. The second Adjournment Motion given notice of by Sri M.V.S. Sarma Garu regarding State wide agitation of Anganwadi Workers has been disallowed.

శ్రీ ఎం.వి. యస్. శర్మ : (పట్టభద్రుల నియోజక వర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) అధ్యక్షా, అంగన్‌వాడీ మహిళలు తమ జీతాలను పెంచాలని గత 10 రోజులుగా రాష్ట్రం మొత్తం మీద ఆందోళనలు చేస్తున్నారు. వారి జీతాలు 2008 వ సంవత్సరం తరువాత ఇంతవరకు పెంచలేదు. వాళ్ల పని భారం మాత్రం రెట్టింపు అయ్యింది. వారి జీతాలు పెంచుతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన వారు అధికారంలోకి వచ్చిన తరువాత దానిని పక్కన పెట్టారు. మన దగ్గర నెలకు రూ.2250లు ఉంటే, పొరుగున ఉన్న రాష్ట్రంలో రూ.4000లు జీతం ఉంది. మన దగ్గర రూ.4,200 లు జీతముంటే పొరుగున ఉన్న రాష్ట్రంలో రూ.7000లు జీతం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాగైతే పారిటీ మెయిన్‌టెయిన్ చేశారో, అంగన్‌వాడీలో కూడా అటువంటి పారిటీ మెయిన్‌టెయిన్ చేయాలని వారు కోరడం అనేది న్యాయమైంది. కాని, దాని మీద ఇంతవరకు వాళ్లను చర్చలకు పిలవలేదు. అంతకంటే ఘోరమేమిటంటే.. వాళ్లు తమ గోడు చెప్పుకోవడానికి హైదరాబాదుకు రావాలనుకుంటే జిల్లాలలో ఎక్కడికక్కడ ఇళ్లల్లో దూరి పోలీసులు వారిని అరెస్ట్ చేశారు.

MR. DEPUTY CHAIRMAN: That is enough. Please cooperate. You have made your point.

SRI MVS SARMA: It is not enough.

MR. DEPUTY CHAIRMAN: You have to cooperate. Please cooperate. బిఎసీ మొదటి సమావేశంలో వాయిదా తీర్మానాల మీద చర్చించినప్పుడు ఈరోజు సిఆర్‌డిఏ మీద చర్చించడానికి ఒప్పుకున్నారు.

శ్రీ ఎం.వి.యస్. శర్మ : అధ్యక్షా, వాళ్లు హైదరాబాద్ వచ్చి చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వాలి కదా. Are we only to talk of Rules within the House and not outside the House?

MR. DEPUTY CHAIRMAN: I have disallowed the Motion. You have to cooperate. Chandrasekhar Rao garu, your Adjournment Motion is also on the same ground. I have disallowed it.

Dr. M. GAYANAND : ( ఉపాధ్యాయుల నియోజక వర్గం – కడప, అనంతపురం, కర్నూలు) It is very unfair Sir.

MR. DEPUTY CHAIRMAN: No, No

శ్రీ ఎం.వి.యస్. శర్మ : అధ్యక్షా, ఒక అంగన్ వాడీ కార్యకర్త బొల్లారం పోలీస్ స్టేషన్‌లో ఉరి వేసుకోవడానికి ప్రయత్నించింది. ఆ అమ్మాయిని ఎంత అవమానపరిస్తే ఉరి వేసుకోవడానికి ప్రయత్నించి ఉంటుంది?

MR. DEPUTY CHAIRMAN: I have disallowed the Motion. Please take your seats.

DR. M. GEYANAND: Very unfair Sir.

శ్రీ ఎం.వి.యస్. శర్మ : అధ్యక్షా, ఈ రోజు ఒక అమ్మాయి బొల్లారం పోలీసు స్టేషన్‌లో ఉరి వేసుకోవడానికి ప్రయత్నించింది. I want to bring it to the notice of the House.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, దయచేసి మిగతా అన్ని విషయాలను వాయిదా వేసి ఈ అంశాన్ని టేకప్ చేయాలి. ఇది ముఖ్యమైన అంశం. వేలాది మంది మహిళలు, వారి కుటుంబాలకు సంబంధించిన సమస్య ఇది. ప్రభుత్వ దృష్టికి దీనిని తీసుకువస్తున్నాము. నిన్న కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాము. ఏదో ఒకటి తేల్చి చెప్పండి అని చెప్పాము. చెప్పడానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఏమిటి?

DEPUTY CHAIRMAN: Though I have disallowed the Motion, I have allowed you to make a mention about it. కావాలంటే సాయంత్రం మరల బిఎసీలో కూర్చొని ఒక నిర్ణయం తీసుకుందాము.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, గ్రౌండ్ లెవెల్లో పరిస్థితి ఎలా ఉందో మీకు తెలుసు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, అంగన్‌వాడీ మహిళలు కోడూరు నుండి వెంకటాద్రి రైలులో సికింద్రాబాద్ స్టేషన్‌లో దిగగానే, అక్కడ ఒక లారీ పెట్టుకొని మహిళలందరిని లారీలోకి ఎక్కించి తీసుకెళ్లి బేగంపేట పోలీస్ స్టేషన్‌లో, బొల్లారం పోలీస్ స్టేషన్‌లో పెట్టారు. అక్కడ ఒక అమ్మాయి ఉరి వేసుకోవడానికి ప్రయత్నించింది.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : చెంగల్ రాయుడు గారూ.. మీరు మొదటి రోజు సమావేశం జరిగేటప్పుడు సిఆర్‌డిఏ చాలా ముఖ్యమైనదని వాయిదా తీర్మానాన్ని ఇచ్చారు. ఆ రోజు బిఎసీలో దానిని ఈరోజు చర్చించాలని నిర్ణయించాం. That Agenda is there. ఆ అజెండా ఉండగానే How many adjournments can we allow? Yes, we have serious concern about whatever you are telling. ఈ రోజు సాయంత్రం కాని, రేపు ఉదయం కాని బిఎసీ పెట్టుకొని వీలుంటే షార్ట్ నోటీస్ క్రింద డిస్కస్ చేసుకుందాం. Please come under Rule 304, I will allow.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు ః అధ్యక్షా, రాష్ట్రంలో వేలాది మంది అంగన్ వాడీ టీచర్లున్న విషయం అందరికి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసినా వాళ్ల involvement ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వంలో వాళ్లు ఒక భాగమే. అయితే వాళ్ల జీతాల విషయంలో మన ప్రక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకుంటే వాళ్ల ఆర్థిక పరిస్థితి వేరు. మన ఆర్థిక పరిస్థితి వేరు. ఎన్నికల సమయంలో వాళ్లకు జీతాలు పెంచుతామని వాగ్దానం చేసిన మాట వాస్తవం. మేనిఫెస్టోలో పెట్టిన మాట కూడా వాస్తవం. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని దానిని ఏ విధంగా చేయాలని చెప్పి చంద్రబాబునాయుడు గారు ఆలోచన చేస్తున్నారు. మూడు రోజుల నుండి దాని మీద చర్చ జరుగుతుంది. ఆ విషయం కూడా గౌరవ సభ్యులకు తెలుసు. రెండు, మూడు రోజులలో ఒక నిర్ణయం తీసుకోవాలి. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఏ విధంగా నిర్ణయం తీసుకొవాలని ఆలోచన చేస్తున్న విషయం కూడా మన సోదరులకు తెలుసు. తెలిసి ఉండి కూడా పరిష్కారమార్గంలో వెళుతున్నప్పుడు ఈ విధంగా రబస చేయడమనేది సబబు కాదని నా ఉద్దేశం.

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, మంత్రి గారు రబస అని అంటారు ఏమిటి?

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు ః అధ్యక్షా, ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నప్పుడు ప్రభుత్వం ఏదో అన్యాయం చేస్తుందని మాట్లాడడం సరైనది కాదు.

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, ఇది సీరియస్ ఇష్యూ.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, అంగన్ వాడీ టీచర్లు, ఆయాలకు సంబంధించిన సమస్య ఈ ప్రభుత్వం రాకముందు నుండి కూడా ఉంది. సమ్మె కూడా నిర్వహించడం జరిగింది. ఆ సమ్మె జరుగుతున్న సందర్భంలో ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఆ సమావేశాలకు హాజరై, మీరు ఏమీ ఆందోళన పడవద్దు, ఎన్నికలు జరుగుతున్నాయి. నేను అధికారంలోకి వస్తాను. మీకు పూర్తిగా న్యాయం చేయడం జరుగుతుందని వారికి వాగ్దానం చేయడం జరిగింది. ఆ నేపథ్యంలో, వారు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఈ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లడం కోసం ఆ సంఘాల తరఫున వివిధ రకాలైన విజ్ఞప్తులు, మెమోరాండాలు ఆ సంఘ నాయకులు సంబంధిత మంత్రి గారిని కలిసి విన్నవించుకున్న సందర్భంలో మేము ఇప్పుడే కదా వచ్చింది, కొంత సమయం ఇవ్వండి, మేము తప్పనిసరిగా మీకు న్యాయం చేస్తామని చెప్పారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తి అయి ఏడవ నెలలో అడుగుపెట్టిన సందర్భంలో, మిగతా ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పెంచడంలో ప్రభుత్వం కన్సిడర్ చేసిన నేపథ్యంలో, అంతకంటే ముందే వీరికి సంబంధించి వాగ్దానం చేసిన దానిలో పారిటీగా నిన్నటి వరకు మాతో పాటు కలిసి అంతా ఒకటిగా ఉన్నవారికి నెలకు ఏడు వేల రూపాయలు వేతనం అయిన తరువాత మాకు ఇవ్వడానికి ఇంకా ఆలోచిస్తున్నాం, చేస్తున్నామని చెప్పడంమనేది భావ్యం కాదు. ఇంకొకటి అయితే...

DEPUTY CHAIRMAN: I am not allowing a discussion on this.

SRI P.J. CHANDRASEKHAR RAO: I am just making a point. Please allow me to put my point so that the Hon'ble Minister may reply to the same.

MR. DEPUTY CHAIRMAN: Make it fast. Come to the point directly.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, మన ప్రక్కనున్నటువంటి తమిళనాడు రాష్ట్రంలో రూ.8500లు ఇస్తున్నారు. నిన్నటివరకు మనతో భాగస్తులైనవారు రూ.7000లు ఇస్తున్నారు. ఈ పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న దాదాపు 1.03లక్షల మంది అంగన్‌వాడీ టీచర్లు మరియు ఆయాలకు సంబంధించిన విషయంలో గత ఏడు నెలలుగా తరచుగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినప్పుడల్లా ప్రతిసారి మేము చూస్తున్నాం, చేస్తున్నామంటున్నారే కాని concrete గా ప్రతిపాదనలతో రానటువంటి పరిస్థితిలో, దయచేసి, సభా కార్యక్రమాలను వాయిదా వేసి దీని మీద చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఇదే అంశంపై నేను శాసనసభలో కూడా చెప్పాను. ఎవరైతే అంగన్‌వాడీలు జీతభత్యాల గురించి గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నారో, అది గత పది సంవత్సరాలుగా వస్తున్న సమస్య. గత ఎన్నికల సమయంలో కూడా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పెట్టడంతోపాటుగా, వారికి స్పష్టమైన హామీ కూడా ఇచ్చాము. అయితే, రాష్ట్ర విడిపోవడం వల్ల ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వానికి చాలా ఇబ్బందులు వచ్చాయి. ఈ విషయం గౌరవ సభ్యులందరికీ తెలుసు. మొన్న ఎన్నికలలో అనేకరకాలైన హామీలను ఇచ్చాం. ఇన్ని ఇబ్బందులున్నప్పటికీ, ఎవరం ఊహించనటువంటివి, ఇంత త్వరగా సమస్యలు పరిష్కారం కావు అని మనందరం అనుకున్నటువంటి సందర్భంలో ఈ 8 నెలల్లో ఒక్కొక్క దానిని పరిష్కరిస్తూ, ఈరోజు వరకు వచ్చాం. ఈరోజు సభ్యులు చేస్తున్న వాదనతో మేము విభేదించడం లేదు.

ఉ. 10.10

కనీసం బ్రీతింగ్ తీసుకోవడానికి కూడా అవకాశం ఇవ్వకుండా చేయడం భావ్యం కాదు. సానుకూలంగా ఉన్నాము. శాసన మండలి ద్వారా అన్ని రాజకీయ పక్షాలకు ముఖ్యంగా ఎవరైతే ఆందోళన చెందుతున్నారో వారికి మేము చెప్పదలచుకున్నది ప్రభుత్వం, ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారు, వీలైనంత త్వరగా ఆ సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుంది కాబట్టి దయచేసి అర్థంచేసుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్తలను కోరుతున్నాము. ఈ శాసన మండలిలో చెప్పామంటే వెనక్కి పోయే పరిస్థితి లేదు. ఆర్థిక పరిస్థితులను బేరీజు వేసుకుని, తప్పనిసరిగా వీలైనంత త్వరగా జీతాలు పెంచుతాము. ఈరోజు ప్రతీ ఒక్కరూ తెలంగాణా రాష్ట్రంతో పోల్చుతున్నారు. తెలంగాణా రాష్ట్రం ఈ రోజు దేశంలో ఉన్న ధనిక రాష్ట్రాలలో ఒకటి. వారికి మిగులు బడ్జెట్ ఉంది. మనకు లోటు బడ్జెట్ ఉంది. అయినాసరే వెనక్కి వెళ్లే ప్రశ్నే లేదు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఈ సమస్యను అన్ని రకాలుగా పరిష్కరించడానికి ముందుంటుందని సభ్యులకు తెలియజేస్తూ, ఈ విషయాన్ని ఇక్కడితో ముగించి, అజెండాలోకి వెళ్లాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గత ప్రభుత్వంలో కూడా అంగన్‌వాడీ టీచర్స్, వర్కర్స్ నిర్వహించిన ఆందోళనలకు ఎన్నోసార్లు నేను కూడా హాజరయ్యాను. కానీ వారి జీతాలు పెంచలేదు. నిన్న జరిగిన ఆందోళనకు కూడా వెళ్లేదానిని, కానీ ఎంఎల్‌సీ ఎలక్షన్స్ హడావుడి వలన అటెండ్ కాలేకపోయాను. నిజం చెప్పాలంటే మంత్రిగారు చెప్పినట్లుగా ఈ రెండు సభలకు ముందే ముఖ్యమంత్రిగారితో కూర్చొని ఈ సమస్య పరిష్కారాన్ని గురించి మాట్లాడడం జరిగింది. వారి జీతాలు పెంచుదామని ఆలోచించడం జరిగింది. నేను ప్రత్యక్ష సాక్షిని. ఈ రోజుకూడా ఏ విధంగా పెంచాలి, ఎప్పుడు పెంచాలనేది మొత్తం చర్చించడం

జరిగింది. కొత్త ప్రభుత్వం విభజించబడిన విధానం, సొంతకాళ్ల మీద నిలబడాల్సిన పరిస్థితి అందరికీ తెలుసు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా చేసుకుంటూ వచ్చాము. వృద్ధాప్య పింఛను రూ.200 నుండి రూ.1,000కి పెంచాము. వికలాంగుల పింఛను రూ.500 నుండి రూ.1500లకు పెంచడం జరిగింది. లోటు బడ్జెట్‌లో అంగన్‌వాడీలకు పెంచడం అనేది కష్టమైనప్పటికీ పెంచుతామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఖచ్చితంగా జరుగుతుంది. ఆరాష్ట్రం వాళ్లు చేశారు, ఈ రాష్ట్రంవాళ్లు చేశారని అంటున్నారు. ఇతర రాష్ట్రాల వాళ్లు చేయనివి చాలా చేస్తున్నాము. ఇతరరాష్ట్రాలవాళ్లు చేయనివి ఇక్కడ చేసి మంచిపేరు తెచ్చుకోవడం జరిగింది. అంగన్‌వాడీ టీచర్స్, వర్కర్స్ పట్ల ప్రభుత్వానికి ప్రగాఢమైన ప్రేమ, అభిమానం ఉన్నాయని తెలియజేస్తున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : (శాసనసభ నియోజక వర్గం) సార్, ఇప్పుడు ఇష్యు జటిలంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. అక్కడకు వెళ్లి చూస్తే ఢిల్లీలో జంతర్ మంతర్ లాగా కనిపిస్తోంది. అంగన్‌వాడీ వర్కర్స్ సమస్య మీద అక్కడకు వెడితే విలేజ్ అసిస్టెంట్స్ దాదాపు 2 వేల మంది కూర్చొని ఉన్నారు.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుః (మైకు లేకుండా రామచంద్రయ్యగారిని ఉద్దేశించి ) సార్, ఈ సమస్య మీరు అధికారంలో ఉన్నప్పుడు వచ్చిందా, మేము అధికారంలోకి వచ్చిన తరువాత వచ్చిందా?

శ్రీ సి. రామచంద్రయ్య : ప్రజలు మిమ్మల్ని అధికారంలో ఎందుకు కూర్చోబెట్టారు? మమ్మల్ని ఎందుకు కూర్చోబెట్టలేదు?

శ్రీమతి పమిడి శమంతకమణి : (శాసనసభ నియోజక వర్గం) మమ్మల్ని కూర్చోబెట్టి ఆరు నెలలే అవుతోంది.

శ్రీ సి. రామచంద్రయ్య : అమ్మా మీరు ఆడవాళ్లే, ఆడవాళ్ల పట్ల సానుభూతి లేకుండా మాట్లాడకండి.

శ్రీమతి పమిడి శమంతకమణిః సానుభూతి ఎందుకు ఉండదు?

శ్రీ సి. రామచంద్రయ్య : సార్ ఇక్కడ ఇష్యూ ఏమిటంటే యూనియన్ లీడర్స్ అందర్ని పిలిపించి, ముఖ్యమంత్రిగారితో మాట్లాడించి సమస్య పరిష్కరించేందుకు ఒక నిర్ణీత సమయం కేటాయించాలి కదా. భార్యలు ఇక్కడకు వస్తే అక్కడ భర్తలను అరెస్ట్ చేయడం ఏమిటి? Is it a democratic Government? Peoples Elected Government, ……

MR. DEPUTY CHAIRMAN: I am not allowing any more please.

శ్రీ ఎం.వి.యస్. శర్మః మీ భార్యలు వెనక్కి రాకపోతే మిమ్మల్ని జైలు నుండి విడిపించమని బెదిరిస్తున్నారు సార్. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ఇవన్నీ ప్రభుత్వ ఖాతాలో పడుతున్నాయి. ఖాతా పెరిగిపోతోంది. ఇంకా ఈ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి.

శ్రీ సి. రామచంద్రయ్య : కొన్న రైల్వే టికెట్స్‌ని కూడా లాక్కొని, ఇండ్లకు పంపించిన సందర్భాలున్నాయి. ఇది నేను exaggerate చేయడం లేదు. ఎంక్వైరీ చేశాను. మా కడప జిల్లా ఎస్‌పీ ఒత్తిడి చేస్తూ స్టేట్‌మెంట్ ఇచ్చారని విన్నాను, కానీ నేను verify చేసుకుని చెప్పడం లేదు. మాకు మాట్లాడడానికి ఫోన్‌లో దొరకలేదు. You give the assurance, పిలిపించి మాట్లాడడానికి ఏమిటి ఇబ్బంది?

MR. DEPUTY CHAIRMAN: Ramachandraiah garu, please.........

శ్రీ సి. రామచంద్రయ్య : ప్రతీదానికీ బడ్జెట్ లేదంటారు. బడ్జెట్ లేకపోతే రూ. 1లక్షా 13 వేల కోట్లతో ఎలా పెట్టారు. తెలంగాణా బడ్జెట్‌కు, మన రాష్ట్ర బడ్జెట్‌కు తేడా కేవలం రూ.1,500కోట్లు. ఎందుకు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు?

MR. DEPUTY CHAIRMAN: Let us not deviate….

శ్రీ సి. రామచంద్రయ్య : ప్రతీసారీ బడ్జెట్ లేదు, బడ్జెట్ లేదు అంటూనే రూ. 1లక్షా 13 వేల కోట్లతో ఎలా పెట్టారు?

శ్రీ రావెల కిషోర్ బాబు : సంవత్సరానికి దాదాపు రూ. 25 వేల కోట్లు పెన్షన్‌కే సరిపోతుంది.

MR. DEPUTY CHAIRMAN: I am not allowing anything. Please cooperate with the Chair. Please take your seat. Nothing will go on record.

(సర్వశ్రీ ఎం.వి.యస్. శర్మ, పి.జె. చంద్ర శేఖర రావు, బి. చెంగల్ రాయుడు, డా. ఎం. గేయానంద్, చడిపిరాళ్ల నారాయణరెడ్డి, పీరుకట్ల విశ్వ ప్రసాదరావు, మేకా శేషుబాబు తమ తమ స్థానాలలో లేచి నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ ఎం.వి.యస్. శర్మః అధ్యక్షా, అంగన్‌వాడీ మహిళ తనకు వచ్చే రూ. 2,000తో ఎలా బ్రతుకుతోందో చెప్పమనండి. కేవలం రూ. 2 వేలు ఇచ్చి, మా బడ్జెట్ పెరిగిన తరువాత ఇస్తామంటే అప్పటివరకూ వాళ్లు ఏం తింటారు?

(అంతరాయం)

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : లక్షమంది మహిళలు రోడ్లు మీదకు వచ్చి, మాకు అన్యాయం జరిగింది న్యాయం చేయమంటే దానిని పట్టించుకోకుండా పోలీస్ స్టేషన్స్‌లో పెట్టి వారిని ఆత్మహత్యలకు పురికొల్పి వారి భర్తలను అరెస్ట్ చేసి, చర్చించడానికి కూడా సిద్ధపడని ఈ ప్రభుత్వ వైఖరిని మనం అర్థం చేసుకోవాలి.

MR. DEPUTY CHAIRMAN: I am not allowing anything. Please cooperate with the Chair. Please take your seat. Chandrasekhar garu, please take your seat. I am not allowing.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని వారితో మాట్లాడి సమస్య పరిష్కరించడానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నారనేది ఈ రోజు ఈ సభలో తేలాలి. ఒక

ప్రజాస్వామిక దేశంలో ఈ విధంగా జరిగితే ఎలా? అంగన్‌వాడీ టీచర్స్ ఎవరైనా సరే హైదరాబాదు రావడానికి వీలు లేదని నిన్న టీ.వీలో స్క్రోలింగ్ వచ్చింది.

MR. DEPUTY CHAIRMAN: What is the respect you have towards the Chair? Repeatedly I am asking you to cooperate with the Chair. Please take your seat.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావుః అధ్యక్షా, మమ్మల్ని క్షమించాలి, ప్రజాస్వామ్యంలో ఇది సరైన విధానం కాదు.

శ్రీ సి. రామచంద్రయ్య : రికార్డ్‌లోకి పోవాలని మాకు లేదు. We are interested in resolving the issue. ఇష్యూ సెటిల్ చేయమని అడుగుతున్నాము.

డా. ఎం. గేయానంద్ : సార్ అంగన్‌వాడీలను పిలిచి మాట్లాడడానికి ఏంటి సార్ సమస్య?

శ్రీ ఎం.వి.యస్. శర్మః సార్ మంత్రులు చెప్పే సమాధానంలో కూడా సమస్య పరిష్కరించే సీరియస్‌నెస్ మాకు కనిపించడం లేదు సార్. ఈ విషయం తేలేంత వరకూ మేము ఊరుకోం.

(సర్వశ్రీ ఎం.వి.యస్. శర్మ, పి.జె. చంద్ర శేఖర రావు, డా. ఎం. గేయానంద్ బి.చెంగల్ రాయుడు,చడిపిరాళ్ల నారాయణరెడ్డి, పీరుకట్ల విశ్వ ప్రసాదరావు, మేకా శేషుబాబు తదితరులు వెల్ వద్దకు వచ్చి నిరసన వ్యక్తం చేయసాగారు.)

శ్రీ సి. రామచంద్రయ్య : నిన్న అంత పర్స్యూ చేస్తే మంత్రిగారు కనీసం అష్యూరెన్స్ అయినా ఇవ్వలేదు. ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, యూనియన్ లీడర్స్‌ని తీసుకువెళతానని ఒక అష్యూరెన్స్‌కూడా తీసుకోలేకపోతే ఇంక ప్రతిపక్షం ఎందుకు. మాకు జవాబు ఏది?

శ్రీ రావెల కిషోర్ బాబు : అధ్యక్షా, గౌరవ మండలి సభ్యులు చాలా సీనియర్స్, విజ్ఞత కలిగిన వారు, ఈ రాష్ట్ర పరిస్థితి వారికి తెలియనిది కాదు. గత ప్రభుత్వ పాపాలు మమ్మల్ని శాపాలుగా వెంటాడుతున్నాయి.

(అంతరాయం)

MR. DEPUTY CHAIRMAN: Please resume the seats….

(అంతరాయం)

(సర్వశ్రీ ఎం.వి.యస్. శర్మ, పి.జె. చంద్ర శేఖర రావు, డా. ఎం. గేయానంద్, వెల్ వద్ద బైఠాయించారు)

(సర్వశ్రీ ఎం.వి.యస్. శర్మ, పి.జె. చంద్ర శేఖర రావు, డా. ఎం. గేయానంద్, బి.చెంగల్ రాయుడు,చడిపిరాళ్ల నారాయణరెడ్డి, పీరుకట్ల విశ్వ ప్రసాదరావు, ఎం. సుధాకర్ బాబు, మేకా శేషుబాబు తదితరులు వెల్ వద్దకు వచ్చి "పోలీస్ రాజ్యం నశించాలి", "ప్రభుత్వం సిగ్గు సిగ్గు", "అంగన్ వాడీ సమస్యలు పరిష్కరించాలి" అని నినాదాలు చేయసాగారు.)

MR. DEPUTY CHAIRMAN: Chandrasekhararao garu, please go back to your seat.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: దయచేసి సభ్యులు గమనించాలి. ముఖ్యమంత్రిగారు ఈ విషయం గురించి మీటింగు పెట్టి చర్చిస్తున్నారు. వీలైన తొందరలో ఏ నిర్ణయం తీసుకున్నదీ తెలుస్తుంది.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు ఖచ్చితమైన టైమ్ ఫ్రేమ్ చెప్పండి.

(అంతరాయం)

MR. DEPUTY CHAIRMAN: Minister is on his legs. Let the Minister speak.

ఉ. 10.20

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత గత ఆరు నెలలుగా ఇదే సమాధానం చెబుతున్నారు.

MR. DEPUTY CHAIRMAN: Let the Minister speak, the Minister is on his legs.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం మీ ముందుకు వచ్చి చెబుతాము. దయచేసి సభ్యులను సహకరించవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం వారి పట్ల సానుకూలంగా ఉంది. వెనక్కి పోయే ప్రశ్న లేదు.

Dr. M. GEYANANAD: We await the decision Sir.

MR. DEPUTY CHAIRMAN: Mr.Sarma Garu please, go back to your respective seats.

(అంతరాయం)

(సభ్యులు సర్వశ్రీ ఎం.వి.యస్. శర్మ, పి.జె. చంద్ర శేఖర రావు, డా. ఎం. గేయానంద్ బి.చెంగల్ రాయుడు, చడిపిరాళ్ల నారాయణరెడ్డి, పీరుకట్ల విశ్వ ప్రసాదరావు, మేకా శేషుబాబు తదితరులు "అంగన్ వాడీ సమస్యలు పరిష్కరించాలి, పోలీసురాజ్యం నశించాలి, అక్రమ అరెస్టులు ఖండిస్తున్నాం, ప్రభుత్వ నిర్దయ నశించాలి" అంటూ వెల్‌లో ఉండి నినాదాలు చేయసాగారు )

MR. DEPUTY CHAIRMAN: Yes, Minister for Irrigation.

(Interruption)

MR. DEPUTY CHAIRMAN: At least listen to him, the Minister is telling something. This is a House. We can't run the House like this. You don't want to listen to the reply of the Minister?

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ః అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారిని కలిశాను, గౌరవ సభ్యులు కూడా నిన్న ముఖ్యమంత్రితో మాట్లాడారు.

డా. యం. గేయానంద్ ః మాకేమీ ఆనందం లేదు సార్.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ః అంగన్‌వాడీ కార్యకర్తలు, అక్కడ పనిచేసే ఇతర సిబ్బంది గ్రామాలలో చాలా చక్కగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చాలా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నారు. ప్రభుత్వం వారి పట్ల సానుకూలంగా ఉంది. ఖచ్చితంగా సమస్యలు పరిష్కారం చేద్దామని నిన్న గౌరవ సభ్యులు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి కూడా ఉద్యోగుల సమస్యలు ఏవిధంగా పరిష్కారం చేశామో, అలాగే అంగన్ వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయడం జరుగుతుంది. త్వరలో సమావేశ నిర్ణయాలు తెలియజేస్తాము.

(అంతరాయం)

MR. DEPUTY CHAIRMAN: Mr. Chandrasekhara Rao Garu, Mr. Sarma Garu you please resume your respective seats. Now, I am giving a direction from the Chair. Please, resume your respective seats.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు ః అధ్యక్షా, అంగన్ వాడీ మహిళలను రోడ్డు మీద చావగొట్టారు. కాళ్లు, చేతులు విరగొట్టారు.

MR. DEPUTY CHAIRMAN: Please, once again I am telling that you resume your seats.

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు ః అధ్యక్షా, వాళ్లు చూస్తాము, చేస్తాము అన్నారు కానీ, ముఖ్యమంత్రిగారు కూడా ఏమి చేయలేరు.

డా. యం. గేయానంద్ ః అధ్యక్షా, వీళ్లు ఆరు నెలల నుంచి మాట్లాడుతూనే ఉన్నారు, ఇంకా ఏమి మాట్లాడతారు? ఏమి లేదు. We know what is happening. ఇది కరెక్ట్ కాదు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, ఈ రోజు సాయంత్రం మీటింగు ఏర్పాటు చేసి, అంగన్‌వాడీ కార్యకర్తలతో చర్చించి, ముఖ్యమంత్రిగారు పరిష్కరించాలని మీరు ప్రభుత్వానికి రూలింగ్ ఇవ్వండి. మంత్రులను హామీ ఇవ్వమనండి, అప్పుడు ఈ ఆందోళన విరమిస్తాము.

(అంతరాయం)

MR. DEPUTY CHAIRMAN: The things cannot be settled like this. There is a proper procedure for everything. No, please listen to me Mr. Chandrasekhara Rao Garu. Now, I am giving a direction from the Chair. The Government should come up with a proper Statement and the concerned Minister should come with a statement before concluding this Session.

SRI M.V.S.SARMA: Before this session, అంటే 20 ఏళ్లు సార్. ఈరోజు వాళ్లని పిలిచి మాట్లాడి ఏమైనా తేలుస్తారా? లేదా?

MR. DEPUTY CHAIRMAN: Do you want to run the House smoothly or not?

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, బడ్జెటు పాసయ్యాక వాళ్లు చెప్పేదేముంటుంది.

శ్రీ ఎం.వి.యస్. శర్మ ః అధ్యక్షా, ఈ సమావేశాలు అయిపోయాక ఆరు నెలలు దాకా వాళ్లెవరు కనబడరు? ఇది జరిగేపని కాదు. మేము చూస్తూనే ఉన్నాము.

శ్రీ సి. రామచంద్రయ్య ః రాష్ట్రంలో విలేజ్ అసిస్టెంట్సు, అంగన్ వాడీ వర్కర్స్ చాలామంది ఉన్నారు. వారి మీద ఆధారపడి కొన్ని లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయి. టైమ్ ఫ్రేమ్ పెట్టి, పోలీసుల్ని పెట్టి, రెవెన్యూని పెట్టి బొంకు చెబుతారా?

డా. యం. గేయానంద్ ః అధ్యక్షా, ఈ రోజు సాయంత్రం లోపల వాళ్లను ఏదో ఒకటి చెప్పమనండి. ఇబ్బందేమిటి?

డా. యం. గేయానంద్ ః ప్రభుత్వం ఒక్క నిముషంలో నిర్ణయం తీసుకోవచ్చు.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ ః నేను చెప్పాను వాళ్ల ప్రాబ్లమ్స్ వాళ్లకుంటాయి. They will come up with a statement before concluding this Session.

డా. యం. గేయానంద్ ః ప్రభుత్వం ఒక్క నిముషంలో నిర్ణయం తీసుకోవచ్చు.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, ఈ అంశాన్ని ప్రాధాన్యత కింద తీసుకుని పరిష్కరించమనండి.

MR. DEPUTY CHAIRMAN: I have already given a direction. The Government will come out with a statement. Please, resume your respective seats.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, ప్రభుత్వాన్ని ప్రాధాన్యతలను మార్చుకోమనండి. బర్నింగ్ ఇష్యూస్ ఏమున్నాయో ముందు వాటికి అటెండ్ అవ్వమనండి. మీరు డెఫర్ చేసేవి, defer చేయండి. అంతేగాని బర్నింగ్ ఇష్యూస్ పక్కనపెట్టి ప్రాధాన్యత లేని విషయాలన్నింటిని చర్చించి సమయాన్ని, డబ్బుని వృథా చేస్తున్నారు.

SRI P.J.C.SHEKARA RAO: The whole financial burden is some where in between Rs.200 to Rs.300/- crore. మేమందరం ఒక్క తాటిమీదకు వచ్చి మీ ముందు చేస్తున్న ఈ నిరసనకు ప్రభుత్వం ఈ సాయంత్రం లోపల...........

MR. DEPUTY CHAIRMAN: Mr. ChandraSekhara Rao Garu What else do you want? You are not allowing anybody to speak, you are not hearing to anybody and you alone wanted to speak.

SRI P.J.C.SHEKARA RAO: No Sir, I am only hearing.

SRI M.V.S.SARMA: We are only talking on behalf of one lakh people pertaining to Anganwadi Centers across the State.

MR. DEPUTY CHAIRMAN: Everybody is talking on behalf of the whole people. Please, resume your respective seats.

శ్రీ ఎం.వి.యస్. శర్మ : అన్ని హామీలు ఎందుకు? పిలిచి మాట్లాడటానికి కుదరక ఆరు నెలలయింది. నేను ఒక ఉదాహరణ చెబుతాను. ముఖ్యమంత్రిగారి పి.ఎ ని పిలిచి మేము అంగన్‌వాడీ నాయకుల కార్యకర్తలను తీసుకువస్తాము, ముఖ్యమంత్రి గారితో ఇంటర్వ్యూ కుదురుతుందా అంటే మీరైతే రండి, అంగన్‌వాడీ కార్యకర్తలతో అయితే వద్దన్నారు. That is the wonderful reception that I have got from the P.A. to the Hon'ble Chief Minister, because it pertains to Anganwadi Centers ఎందుకండి వాళ్లమీద అంత కసి, వాళ్లతో చాకిరి చేయించుకుంటారు. అన్ని స్కీములు వాళ్ల చేత అమలు జరిపిస్తారు. వాళ్ల కడుపు మంట ప్రభుత్వానికేమైనా క్షేమమా? ఆరు నెలలయ్యింది ఎందుకు పరిష్కరించరు?

(అంతరాయం)

MR. DEPUTY CHAIRMAN: This kind of respect you are showing towards the Chair? Now, I am on my legs, I am appealing you to go back to your respective seats. Please go back. Yes, we will discuss please go back to your seats. What else can I do? I have asked the Government to come up with a statement.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి ఇంత కన్నా ప్రధానమైన సమస్య ఏమైనా ఉందా? ఒక్క పది నిముషాలు కేటాయించలేరా? ఈ రోజో రేపో వాళ్లని పిలిపించి మాట్లాడలేరా?

MR. DEPUTY CHAIRMAN: Does the Government function on the Floor of the House? I have directed the Government to come up with a statement.

శ్రీ ఎం.వి.యస్. శర్మ : లేదు సార్. ఇప్పటికే చూస్తాము, చేస్తాము అనే స్టేట్‌మెంట్లు ఇచ్చారు.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, సీనియర్ సభ్యులు చాలా మంది ఉన్నారు. ఇష్యూ లేవనెత్తి ఇక్కడే చెప్పండి, వెంటనే చెప్పండంటే సమంజసం కాదు, అందులో ఎవరడిగినా కూడా ఒక సందర్భం ఉండాలి.

శ్రీ సి. రామచంద్రయ్య : లేదు లేదు చెప్పడమనలేదు కదా? మీరు టైమ్ ఫ్రేమ్ ఫిక్స్ చేసి, ముఖ్యమంత్రిగారి దగ్గరకు వాళ్లను తీసుకువెళ్లి, మాట్లాడించి resolve చేయండి. On the Floor of the august House resolve చేయమని చెప్పడం లేదు. అది వీలు కాదు. నాకు కూడా తెలుసు.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : రామచంద్రయ్య గారూ నిన్నటివరకు మనమే ఉన్నాము. అర్థం చేసుకోవాలి. నేను స్పష్టంగాచెబుతున్నాను. ఏ సమయంలోనైనా దీని మీద సానుకూలమైన నిర్ణయం వెల్లడించబడుతుంది. దానిమీద చర్చ జరుగుతుంది. అసలు మన పరిస్థితి ఏమిటి, ఎంతవరకు చేయగలము, ఏ విధంగా వారికి న్యాయం చేకూర్చాలి అనే దానిపై చర్చ జరుగుతున్నది.

శ్రీ సి. రామచంద్రయ్య : వాళ్లను పిలిపించి మాట్లాడితే, వాళ్ల సమస్యలు వాళ్లు చెబుతారు. వారు చెప్పింది విన్న తరువాత చేస్తే వాళ్లకు కూడా తృప్తి ఉంటుంది.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : ప్రభుత్వం నుంచి ఏ నిర్ణయం తీసుకుంటున్నారో, ఈ సమావేశాలు ముగిసేలోపు మీకు సమాచారము ఇస్తాము, దయచేసి సహకరించివలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

MR. DEPUTY CHAIRMAN: On the first day of the Session itself, you all are asking for an Adjournment Motion on CRDA. One thing, you all said that it is a very serious subject and we have stopped the proceedings on that day to discuss on the subject. That subject is due for discussion. That subject is postponed to today for discussion. Today, we have so many items in the Agenda yet to be discussed. క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత, బడ్జెటు మీద చర్చ ఉంది. Apart from that, short discussion is also there in the Agenda.

శ్రీ ఎం.వి.యస్. శర్మ : సార్, అజెండా చాలా ఉండవచ్చు. కానీ, ఈ అంశం చాలా ముఖ్యమైనది అధ్యక్షా......

(అంతరాయం)

MR. DEPUTY CHAIRMAN: What else do you expect from the Chair? I have given a direction to the Government to come up with a statement. The concerned Minister will come up with a statement. No, one thing is that, if you don't co-operate with the Chair, the only option left to me is to adjourn the House. Please, understand the situation.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు : ఈ సభలో మాట్లాడడానికి ఏమి అవకాశం లేదు.

MR. DEPUTY CHAIRMAN: Now, the House is adjourned for 15 Minutes.
(Then, the House adjourned at 10.29 a.m.)

ఉ. 11.40

**AFTER THE BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 11.40 A.M.**
**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN: All the Questions are postponed. Now, Item No. II

All the papers listed in the agenda are deemed to have been laid on the Table of the House.

(2) **<u>PAPERS TO BE LAID ON THE TABLE:</u>**

A copy in each of the Annual Accounts of Visakhapatnam Urban Development Authority for the years 2011-12 and 2012-13 as required under Section 24 (4) of Andhra Pradesh Urban Area (Development) Act, 1975.

Now, Presentation of Petition by Sri.Ch. Narayana Reddy Garu.

(3) **అర్జీ సమర్పణ :**

శ్రీ చడిపిరాళ్ల నారాయణరెడ్డి : (స్థానిక సంస్థల నియోజక వర్గం – వైఎస్ఆర్ కడప జిల్లా) తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అన్యాయంగా కొంతమందిని తొలగించారు. ఎటువంటి షోకాజ్ నోటీసు లేకుండా తీశారు, అటువంటి వారికి న్యాయం చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

( సంబంధిత పత్రాలను ఛైర్మన్‌గారికి అందజేయడమైనది.)

శ్రీ ఎం.వి.యస్. శర్మ : అధ్యక్షా, మేము లేవనెత్తిన విషయం మీద ప్రభుత్వ స్పందన ఏమిటో మంత్రి గారు తెలియజేస్తామన్నారు.

శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డి : అంగన్‌వాడీ ఉద్యోగుల విషయంలో సమస్య ఉంది. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. అర్థిక ఇబ్బందులున్నా కూడా వాళ్లను consider చేయడం జరుగుతుంది. కానీ, తెలంగాణా వాళ్లు ఇంత ఇచ్చారు కాబట్టి మీరు కూడా అంతే ఇవ్వాలని కోరడం దురదృష్టకరం. తప్పకుండా ప్రభుత్వం దీని గురించి పరిశీలిస్తుంది. అంగన్‌వాడీలు వారి జీతాల పెంపు గురించి చింతించవలసిన అవసరం లేదు.

శ్రీ సి. రామచంద్రయ్య: అధ్యక్షా, నిన్న దీనిపైన చర్చ జరిగింది. మంత్రి గారు మాతో మాట్లాడుతాను అని చెప్పారు. కానీ వాళ్లు ఏమన్నారంటే.. ఉద్యమం చేస్తున్న నాయకులను పిలిపించి మాట్లాడండి. వారి సమస్యలను తెలుసుకోండి. దానికి మీరు జవాబు చెప్పండి అని అన్నారు. ఇది ఎవరు solve చేస్తారనేటువంటి భేషజాలకు పోయేటటువంటి విషయం కాదు. గవర్నమెంటు ఇవ్వకుంటే వారి సమస్య ఎలా సాల్వ్ అవుతుంది. అంతిమంగా గవర్నమెంటుకే క్రెడిట్ పోతుంది. గవర్నమెంటే భేషజాలపైన కూర్చోని వాళ్లు వస్తే వాళ్లకు క్రెడిట్ పోతుంది, వీళ్లకు క్రెడిట్ పోతుంది అంటే అది కరెక్ట్ కాదు. కాబట్టి మీరే (ప్రభుత్వమే) వాళ్లకు సమయం చెప్పండి. ఈ రోజు, లేక రేపో మీటింగును పెట్టమని చెప్పండి. మొత్తం 13 జిల్లాల నుండి అంగన్‌వాడీ ఉద్యోగులు వచ్చారు. వాళ్లను పిలిపించి మాట్లాడి మీ సమస్యలు ఏంటి , ఇది చేయగలుగుతాము, ఇది చేయలేము, అని చెప్పండి. Consultations కాకుండా decision making జరుగుతుంది అక్కడ. అది ఇప్పుడు వచ్చిన సమస్య.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : చర్చిస్తామని చెప్పాము సార్. Without discussion how can I consider.

శ్రీ సి. రామచంద్రయ్య: అధ్యక్షా, 6 నెలలు నుంచి చెబుతున్నాము అయినా కూడా ప్రయోజనం లేకుండా పోయింది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ విషయాలన్ని పరిష్కారం చేస్తామనేటువంటి విషయాన్ని, 7 నెలలు గడిచిన తరువాత కూడా దఫదఫాలుగా వారి దృష్టికి తీసుకొచ్చినప్పుడు గౌరవ మంత్రి గారు చెప్పిన సమాధానమే ఇంతవరకు చెప్పుకుంటూ వచ్చారు. వారు తమ నిరసనలను ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్త పరిచేటటువంటి క్రమములో

పోలీసులు బల ప్రయోగం చేసి వాళ్లను అణచివేసేటటువంటి ప్రయోగాలు ఒక వైపు చేస్తూ, మరో వైపు మీరు డిమాండు చేస్తే మేము consider చేయము అని అంటున్నారు. ఇది ఏమన్నా రాచరికమా వాళ్లందరూ చేతులు ముడుచుకొని కూర్చోని ఉండటానికి? మనం ప్రజాస్వామిక వ్యవస్థలో ఉన్నాము. ప్రజలకు కావలసినటువంటి అంశాల మీద విజ్ఞప్తులు, మోమోరాండాలు, నిరసనలు, ప్రదర్శనలు చేయడం వంటివి ప్రజాస్వామ్యంలో ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కు. ఈ రాజ్యాంగబద్ధమైనటువంటి హక్కును నిర్లక్ష్యం చేసేటువంటి అధికారం ప్రభుత్వానికి కూడా లేదు. ఒక వేళ ప్రభుత్వం ఆ రకమైనటువంటి వైఖరి అవలంభిస్తే అది సింపుల్‌గా authoritarian type of rule అవుతుంది. నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారికి, అలాగే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమిటంటే వారి యొక్క హక్కును గురించి, డిమాండు గురించి వారు ప్రభుత్వం దృష్టికి దఫదఫాలుగా తీసుకొస్తున్నటువంటి క్రమంలో ప్రభుత్వం వారిని పిలిచి మాట్లేడేటువంటి కనీసమైన ప్రాతిపదికను కూడా గౌరవించకపోవడమే కాకుండా వారిని అగౌరవపరచడం, పోలీసులను ప్రయోగించి అరెస్టులు చేయడం, వాళ్ల భర్తలను అరెస్టు చేయడం.

డా. ఎం. గేయానంద్ : 1000 మందికి పైగా ఆంధ్రాలో అరెస్టు చేశారు.

ఉ. 11.50

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, మేము మాట్లాడుతున్నామని, పాజిటివ్‌గా స్పందిస్తు న్నామనే ప్రభుత్వం అంటున్నది. దానిని స్వాగతిస్తున్నాం. అయితే, ఈరోజు సాయంత్రం గానీ, రేపు ఉదయం గానీ, ఆ కార్యకర్తలను పిలిచి మాట్లాడతామనే ఒక పాజిటివ్ సంకేతాన్ని ఇవ్వడానికి ప్రభుత్వం వెనుకాడినట్లయితే, అది ఏ రకంగా ప్రజాస్వామికం అవుతుంది? ప్రభుత్వం తరఫు నుంచి మేము ఇంత పెంచదలచుకున్నాము, ఇంత పెంచలేము అని కాంక్రీట్‌గా ప్రతిపాదన ఉండాలి. అందుకు సంబంధించిన వారితో, మేము ఇప్పుడు, రేపు చర్చిస్తామనే కాంక్రీట్ ప్రతిపాదన లేకుండా గాలికి మాట్లాడితే ఎలా? ప్రభుత్వానికి దేనిమీదా నిలకడ లేకుండా ఉంటోంది. దానిని ఏ విధంగానైనా త్రిప్పి మాట్లాడవచ్చు.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ పి.జె. చంద్రశేఖర రావు గారు మీరు చెప్పిందే చెపుతున్నారు...

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : సార్, ప్రభుత్వం వైపు నుంచి ఒక స్టేట్‌మెంటును రానివ్వండి....

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ: ప్రభుత్వం నుంచి కాంక్రీట్‌గా సమాధానం రానివ్వండి. అక్కడ 13 జిల్లాల నుంచి వచ్చిన వేలాది మంది అంగన్ వాడీ సోదరీమణులు ఉన్నారు. వాళ్ళ సమస్యలను మేము ప్రస్తావిస్తామని, ప్రభుత్వం యొక్క సమాధానాన్ని తీసుకువెళ్ళి వారితో ప్రస్తావిస్తామని అన్నాము. ఈ ప్రభుత్వం ఇంతవరకూ నిర్దిష్టముగా సమాధానం చెప్పలేదు. చూస్తామని, చేస్తామని అంటున్నారు కానీ, ఈ రకంగా చూస్తారని నేను అక్కడకు వెళ్ళి చెపితే రాష్ట్రం అంతా వాళ్ళ అసంతృప్తి, ఉద్యమం పెరుగుతుంది. అది వీళ్ళకి కావాలంటే చెప్పండి, మేము అక్కడకు వెళ్ళి అదే చెపుతాము. మాకేం పోయింది. సమస్యను సానుకూలంగా శాంతియుతంగా పరిష్కరించుకుంటూ ప్రభుత్వాన్ని ముందుకు నడిపించుకుంటూ వెళ్ళవలసింది వారి బాధ్యత కానీ, మా బాధ్యత కాదు.

పోలీసులని ప్రయోగించి ఎక్కడికక్కడ అణచి వేసే ప్రయత్నం బట్టి ప్రభుత్వం యొక్క ఇండికేషన్ ఏమిటో మాకు అర్థమయింది. మార్చుకోకపోతే ఆ సంగతి వీధులలోకి వెళ్ళి మేము తేల్చుకోగలం. మేము ఊరికే ఇక్కడకు రాలేదు. ఉద్యమాల ప్రతినిధులుగా ఇక్కడకు వచ్చాము. ఆ ఉద్యమాలను లోపల కంటే, బయట నడపడంలోనే మాకు ఇంకా చాలా అనుభవం ఉంది. వారు ఆ రకంగా కోరు కుంటే మేము అలాగే చేస్తాము. We are not afraid. Do not under estimate the movements of the People.

మిస్టర్ ఛైర్మన్ ః ఒక్క నిముషం. ఈ రోజు ఉదయం నుంచి చర్చ జరిగింది. తరువాత నా ఛాంబర్‌లో నేను, డెప్యూటీ ఛైర్మన్, లీడర్ ఆఫ్ ది అపోజిషన్, అందరూ ఉన్నారు, మనమంతా మాట్లాడుకున్నాము. మంత్రి శ్రీ అచ్చం నాయుడు గారు కూడా అక్కడ ఉన్నారు. ఆయన ఏమన్నారంటే, నాకు ఇప్పుడే మెసేజ్ వచ్చింది, చర్చ జరుగుతోందని, వారితో మాట్లాడుతున్నారని అన్నారు. ఆ చర్చలు ఏమిటో కనుక్కొని వచ్చి, నేను తప్పకుండా చెపుతానని అన్నారు. దీనికి ఒక లాజికల్ కంక్లూజన్ ఇవ్వాలని అన్నారు. దీనిని తప్పకుండా టేకప్ చేశారని అన్నారు. The discussions are going on. ఆయన అసెంబ్లీకి వెళ్ళివస్తానని అన్నారు కాబట్టి, ఈరోజు వెయిట్ చేద్దాము.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, ఇప్పుడు అయ్యన్నపాత్రుడు గారు మంత్రికి కబురు పెట్టారు, వస్తున్నారంటే ఇంతవరకూ కూర్చున్నాము. మినిస్టరు గారు రాలేదు. మీరు బెల్ ఇచ్చారు. గౌరవంగా ఇక్కడకు వచ్చి కూర్చున్నాము. ఈ స్టేట్‌మెంటు ఇంతకు ముందే ఇచ్చారన్న విషయం ప్రస్తుతం గౌరవ మంత్రిగారికి తెలియదు. అదే స్టేట్‌మెంటుని ఇప్పుడు మంత్రిగారు ఇస్తు న్నారు. స్టేటస్‌కో మెయింటైన్ చేస్తున్నాం, ఎక్కడా మూమెంటే లేదు.

మిస్టర్ ఛైర్మన్ ః మొన్న కూడా ఈ అంశం వచ్చింది. It has come to the serious notice of the House.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, నిన్న మీ సమక్షంలోనే మంత్రిగారు ఉన్నారు. ఆవిడని అడిగాము. మీరు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, ఉద్యమం చేసే నాయకులను పిలిపించి మాట్లాడేందుకు వెసులుబాటు కల్పించమంటే, దానికీ ఆవిడ మాట్లాడలేదు. దీనినిబట్టి ప్రభుత్వం ఎంత భేషజంగా ఉందో నాకు అర్థమవుతోంది.

మిస్టర్ ఛైర్మన్ ః దాని తరువాత అభివృద్ధిలో ఈ రోజు మీటింగ్ ఉంది. Meeting with the concerned Minister and the Chief Minister. Let us have some patience. మీరు రేపు ఉంటారు, మేము అంతా ఉంటాము.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః సార్, ఒక్క నిముషం. మీరు సాయంత్రం 4.00 గంటలకు, రాత్రి 7.00 గంటలకు, లేక రాత్రి 9.00 గంటలకు ప్రతినిధులను పిలిచి, వారితో మాట్లాడతామని, ఈ లోపు ప్రభుత్వం మాట్లాడుకుని, ఒక టైం చెప్పమనండి. Negotiations with the organizations ఫలానా సమయానికి మేము చెపుతామని చెప్పి, ఈ రోజు మీరు ఉన్నారు కాబట్టి, ఈ రోజు చర్చలు జరుపుతారా, లేదా అనేది చెప్పండి.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, శర్మగారు మాట్లాడేటప్పుడు మిమ్మల్ని పర్మిషన్ అడిగినప్పుడు మైక్ ఎందుకు ఆన్ కాదు? దీనిని ఎవరు ఆపరేట్ చేస్తారు? ఇక్కడ చాలా బ్యాడ్ హ్యాబిట్ ఉంది. మీరు పర్మిషన్ ఇచ్చినా, మేము మాట్లాడడానికి మైక్ ఆన్ కాకపోతే ఎలా సార్?

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ: అధ్యక్షా, మేము అడుగుతున్నది ఈ రోజు జీతాలు పెంచేయమని మేము అడగలేదు. వారిని పిలిచి ఈ రోజు మాట్లాడమన్నాం. గత 8 నెలలుగా వారితో మాట్లాడ లేదు. వారిని పిలిచి మాట్లాడడానికి బడ్జెట్ లోటు ఏమీ ఆటంకం కాదు కద సార్? ఫలానా సమయానికి మాట్లాడతామని చెప్పడానికి కూడా ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకంగా ఉంది.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి : ప్రభుత్వం ఎప్పుడు భేషజానికి పోలేదు. ఏం జరుగుతోందో మేము ఎప్పటికప్పుడు ఇన్‌ఫార్మ్ చేస్తాము.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : సార్, ఈ రోజున ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన లక్షమంది మహిళలు హైదరాబాదుకు వచ్చారు. వారిలో ఒక అమ్మాయి ఆత్మహత్య చేసుకుని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు ఈ సభలో ఈ సమస్యను లేవనెత్తినపుడు ప్రభుత్వం స్పందించవలసిన తీరు ఇదేనా? ఇదే ప్రజాస్వామ్యమా? కనీసం సాయంత్రమైనా వారందిరిని పిలిచి మాట్లాడతామని ఒక స్టేట్‌మెంట్ కూడా ఇవ్వలేనటువంటి బలహీనమైనటువంటి ప్రభుత్వంలో మనం ఉన్నామా? కనీసం మీరైనా సాయంత్రానికల్లా వారిని పిలిచి మాట్లాడమని ప్రభుత్వాన్ని ఆదేశించండి. సంతోషం. లేదు, వారు చర్చించుకోవలసినదంతా చర్చించుకుని, రేపు ఉదయం మాట్లాడతామని చెప్పండి. అది సంతోషం. ఏదీ లేకుండా, మేము పరిశీలిస్తున్నాం, మీటింగులు పెట్టుకుంటున్నాము, మాట్లా డుకుంటున్నాము అని ఎప్పుడో పరిష్కారం చేస్తామంటే గత ఆరు నెలలకి, ఈ రోజుకి తేడా ఏం ఉంది అధ్యక్షా?

మిస్టర్ ఛైర్మన్ : కాబట్టి, కొంచెం ఆగండి. మంత్రులు కూడా సమావేశ వివరాలను తెలుసు కుని వస్తామని అన్నారు. Let us wait.

శ్రీ బి. చెంగల రాయుడు : అధ్యక్షా, కనీసం స్టేషన్లో పెట్టిన వారిని అయినా విడిపించమనండి.

మిస్టర్ ఛైర్మన్ : ఎల్.ఓ.పి. గారు మాట్లాడారు కదా !

శ్రీ సి. రామచంద్రయ్య : మేము మాట్లాడి ప్రయోజనం ఏం ఉంది? సార్, మిమ్మల్ని కామెంట్ చేయాలని కాదు. Chairman also should take serious concern over opinions that are being expressed. మేము ఏదో పొద్దుపోక ఇక్కడకి వచ్చేసి మాట్లాడి వెళ్ళిపోతు న్నామని, ఒక నెల అయితే జీతం తీసుకుంటున్నాము, అది కాదు సార్. మీరు కూడా మా అభిప్రా యాలని సీరియస్‌గా తీసుకోవాలి. You can come to the rescue of the members when they are in trouble. ఇక్కడ ఏ కబురూ లేదు. వాళ్ళని పిలిపించి మాట్లాడేటటువంటి వెసులు బాటు కల్పించండి. ఈ విషయం ఎప్పుడు చెపుతారు? ముఖ్యమంత్రి గారు చాలా బిజీ మ్యాన్.

ముఖ్యమంత్రిగారికి ఎప్పుడు పడితే అప్పుడు టైం అవైలబులిటీ ఉండదు. ఈరోజు సాయంత్రం కానీ, రేపు ఉదయం కానీ, ఎలా వీలవుతుందో చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్ ః శ్రీ సి. రామచంద్రయ్య గారు already discussions are going on in Assembly.

SRI C. RAMACHANDRAIAH : Why can't he say that? Let him have time frame. ఈరోజు సాయంత్రం, రేపు ఉదయం, రేపు సాయంత్రం ఏదో ఒకటి చెప్పండి. It will assure the feelings of those people. మా అభిప్రాయం కాదు. భార్యని తీసుకురండి, లేక పోతే మిమ్మల్ని వదలనని భర్తని తిట్టడం ఇది ఏమిటి సార్? ఇలా జిల్లాలలో దమనకాండ జరుగు తోంది. ఇది తప్పు కదా !

శ్రీ బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి ః తప్పే ఇది.

శ్రీ సి. రామచంద్రయ్య ః అవును ఇది తప్పే అని మంత్రిగారే ఒప్పుకుంటున్నారు.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి ః తెలంగాణ వాళ్ళు...

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః ఇది తెలంగాణ వాళ్ళు అని అనకండి. ఇది ఆంధ్రాలో జరిగింది.

శ్రీ సి. రామచంద్రయ్య ః పొరపాటు సార్, ఇక్కడ లా అండ్ ఆర్డర్ గవర్నరు కంట్రోల్ చేస్తారు. మీరు గవర్నరు ద్వారా ఎక్సర్‌సైజ్ చేసినట్లు ఉంది. లేకపోతే వారికి ఏం పని ఉందండి. హైదరాబాదు పట్టణానికి లక్షల మంది వస్తూ ఉంటారు. అరెస్ట్ చేయవలసిన అవసరం ఏం ఉంది? హైదరాబాదు పట్టణానికి వచ్చిన వాళ్ళని అరెస్టు చేయవలసిన అవసరం హైదరాబాదు పోలీసులకు ఎందుకు ఉంది? Unless there is a specific instruction. ఎందుకు చేస్తారు వాళ్ళు, పిచ్చా వాళ్ళకి?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః సార్, ప్రదర్శనకి ఇక్కడ పోలీసు అధికారులని పర్మిషన్ అడిగారు. ఆంధ్రా హోం డిపార్టుమెంటు తాలూకు సలహా తీసుకుని దాని ప్రకారం చేస్తున్నామని చెప్పారు. కాబట్టి, ఇక్కడ ఏం జరిగినా దాని బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిదే అవుతుంది తప్ప, తెలంగాణ ప్రభుత్వానిది ఎందుకు అవుతుంది? ఇదే కాదు సార్, రేపు ప్రొద్దున రాష్ట్ర రాజధాని అయినప్పుడు ఏ కార్యక్రమం ఇక్కడ జరిగినా, లాఠీ ఛార్జి చేసింది, అరెస్టు చేసింది తెలంగాణ పోలీసులు, మాకు సంబంధం లేదనే మాట చెప్పడానికి లేదు. ఒక వేళ అది చేసినా, ఆ ప్రజలను కాపాడే బాధ్యత మీది. కాబట్టి, ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రజల మీద ఎటువంటి చర్య జరిగినా దాని బాధ్యత మీది. అవును మేమే లాఠీ ఛార్జి చేయించామని అయినా చెప్పండి, లేదా ఆ లాఠీ ఛార్జి చేసిన వారి మీద యాక్షన్ తీసుకుంటామని మీరు చెప్పాలి తప్ప, మాకు సంబంధం లేదనే ముక్క చెప్పడానికి ఈ ప్రభుత్వానికి వీలు లేదు.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, ముందు ఇక్కడ ఆంధ్రా వాళ్ళకు వాళ్ళ దగ్గర నుంచి ఏదో అటాక్ వస్తుంది, మనల్ని సేవ్ చేసుకోవాలని మాటలు చెప్పిన వారు రేపు ప్రొద్దున వీళ్ళే అటాక్

చేయిస్తారు. భయం తెలంగాణ నాయకులనుంచి, తెలంగాణ వారి దగ్గర నుంచి, ఇక్కడ సెటిల్ అయినవాళ్లు, చాలా జాగ్రత్తగా ఉండాలని, వాళ్ళని ప్రొటెక్ట్ చేసుకోవాలని స్టేట్‌మెంట్ చేసిన వారు మీరే ఇక్కడ అరెస్టు చేయిస్తే ఎలా ఇది? కొంచెం న్యాయంగా ఆలోచించండి.

మ. 12.00

MR.CHAIRMAN: Now, we will go into the Business.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః సార్, ప్రభుత్వం వైపు నుండి దీనికి ఒక పరిష్కారం రావడం లేదు.

MR.CHAIRMAN: That is already over. Now, we will go into the Business.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః సార్, ఇది కరెక్టు కాదు. ప్రజలకు సరైన మార్గనిర్దేశనం చేయడంలో...

MR. CHAIRMAN: Mr. Chandrasekhara Rao, I am only trying to save the time. Tomorrow, that subject can be taken up for discussion.

SRI P.J. CHANDRASEKHARA RAO: I do accept my failure to persuade the august House to bring to the notice of the Government and calling their attention only for redressal. But, nothing is happening Sir. I am very sorry. I beg to differ with the Hon'ble Chairman. Now, I will walk out.

MR.CHAIRMAN: Tomorrow they are coming.

SRI.P.J.CHANDRASEKHARA RAO: This is the most…. అసలు ఏ మాత్రము స్పర్శ గానీ, అంచనా గానీ లేనటువంటి ప్రభుత్వంగా దీన్ని పరిగణించాలి సార్.

MR.CHAIRMAN: Both the Ministers came to me and told.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః మినిస్టర్లందరూ మూడు రోజుల నుండి ఇదే చెబుతున్నారు.

MR.CHAIRMAN: Then, what you wanted to do now? You want to postpone. It is alright.

SRI. P.J.CHANDRASEKHARA RAO: Sir, If they fail to provide information on a particular date and time, then we are going to discuss with them అనే మాట కూడా చెప్పడానికి చేత కాకపోతే, ఇంక ప్రభుత్వం ఎందుకు సార్? If they don't want to negotiate with the people, who are demanding. What for the Government? What for the Democracy? Then we will left it for the Chair.

MR.CHAIRMAN: Democracy is for discussion.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః మంత్రులు కూడా డిస్కషన్ చేయడానికి అంగీకరించడం లేదు, ఆమోదించడం లేదు. ఎప్పుడు డిస్కస్ చేస్తారో చెప్పమని అడుగుతున్నాము.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ ః వాళ్లలో వాళ్లు మాట్లాడుకోవడం ఎంత సేపండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః వాళ్లు ఎప్పుడైనా మాట్లాడుకుంటారు సార్. అది వాళ్ల డ్యూటీ.

మిస్టర్ ఛైర్మన్ః ఏం జరిగిందో రేపు తెలుస్తుంది కదా?

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః రేపేం తెలవదు సార్.

MR.CHAIRMAN: Kindly, leave that matter to me. That's all. What can I do? I can't do more than that.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావు గారు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, ఈ విషయం అర్థం కావడం లేదు. అంగన్‌వాడీలందరూ ఎజిటేట్ చేస్తున్నారు. ఆ సంఘాల నాయకుల్ని పిలిపించి, వాళ్లతో మాట్లాడి సమస్యలు తెలుసుకునేందుకు కూడా ప్రభుత్వానికి అవకాశం లేకపోతే ఎట్లా?

మిస్టర్ ఛైర్మన్ః రామచంద్రయ్య గారూ.. మంత్రులు మీ ఎదుటే చెప్పారు. నా ఎదుట కూడా చెప్పారు. వాళ్లు వెళ్లి అక్కడ (అసెంబ్లీలో) డిస్కషన్ ఏమౌతుందో కనుక్కొని వచ్చి చెబుతామన్నారు. Please, wait for tomorrow.

శ్రీ సి.రామచంద్రయ్యః అంగన్‌వాడీ సంఘాల వాళ్లని పిలిపించి మాట్లాడటానికి ఇబ్బంది ఏముంది సార్? సమస్యల్ని తెలుసుకోవాలి కదా.

మిస్టర్ ఛైర్మన్ః ఇదే అంశం మీద అక్కడ డిస్కషన్ జరుగుతోందన్నారు.

శ్రీ సి.రామచంద్రయ్యః ఎవరితో డిస్కషన్ సార్? When there is a dispute between the two parties, then both the parties should sit together and discuss on the issue. కానీ, వాళ్లకు వాళ్లే యూనిలేటరల్‌గా డిస్కస్ చేసుకుంటామంటే ఎట్లా?

మిస్టర్ ఛైర్మన్ః అందుకే అక్కడ డిస్కషన్ ఏం జరుగుతోందో, ఎవరితో మాట్లాడుతున్నారో రేపు ఇక్కడ చెప్పిస్తానని అన్నాను కదా?

SRI.C.RAMACHANDRAIAH: Sir, are you convinced?

MR.CHAIRMAN: Yes.

SRI.C.RAMACHANDRAIAH: God will only help us.

MR.CHAIRMAN: God will save the Democracy.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః సార్, ఈ ప్రభుత్వం చాలా బాధ్యాతారాహిత్యంగా, కనీసం సంఘాల వారిని పిలిచి మాట్లాడటానికి కూడా సిద్ధంగా లేదు. వారి వైఖరికి నిరసనగా నేను మా పార్టీ పక్షాన వాకౌట్ చేస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మ గారు సభ నుండి వాకౌట్ చేశారు)

MR.CHAIRMAN: Kindly, wait for tomorrow.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః లేదు సార్.

MR.CHAIRMAN: I have to believe. Let us wait till tomorrow. Tomorrow, I will take up this matter. What else do you want? అసెంబ్లీలో స్వర్గీయ దగ్గుబాటి రామానాయుడు గారి మృతి పట్ల సంతాప తీర్మానం చేశారు. ఆ అంశాన్ని మనం కూడా తీసుకోవడం జరిగింది. మనం కూడా వారి మృతిపట్ల తీవ్ర సంతాపాన్ని తెలుపుతూ సంతాప తీర్మానం ప్రవేశపెడుతున్నాము.

## (4) **సంతాప తీర్మానం** ః

స్వర్గీయ దగ్గుబాటి రామానాయుడు మృతిపట్ల శాసన మండలి తీవ్ర సంతాపం

స్వర్గీయ దగ్గుబాటి రామానాయుడు మృతికి ఈ సభ తీవ్ర సంతాపం తెలియజేస్తున్నది.

తెలుగు చలన చిత్ర రంగంలో ఒక ధ్రువతారగా పేరుగాంచిన స్వర్గీయ శ్రీ దగ్గుబాటి రామానాయుడు గారు 1936 వ సంవత్సరం జూన్ 6 వ తేదీన ప్రకాశం జిల్లా కారంచేడు గ్రామంలో జన్మించారు.

స్వర్గీయ దగ్గుబాటి రామానాయుడు గారు తెలుగు చలన చిత్ర రంగంలో 13 భాషలలో 150 చలన చిత్రాలు నిర్మించిన ఘనత ఆయనకే దక్కింది. కేవలం సినిమా రంగంలోనే కాకుండా లోక్ సభ సభ్యునిగా బాపట్ల నియోజకవర్గం, గుంటూరు జిల్లా నుంచి 1999-2004 మధ్య కాలంలో ప్రజలకు సేవలు అందించారు.

తెలుగు చలన చిత్ర రంగానికి ఆయన అందించిన సేవలను పురస్కరించుకుని భారత ప్రభుత్వం 2009వ సంవత్సరంలో ప్రతిష్ఠాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రదానం చేయడం జరిగింది. 2012వ సంవత్సరంలో భారత ప్రభుత్వం పద్మభూషణ్ బిరుదుతో ఆయనను సత్కరించింది.

స్వర్గీయ దగ్గుబాటి రామానాయుడు గారు గత ఫిబ్రవరి 18వ తేదీన అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందారు.

ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ శాసన మండలి తీవ్ర సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని శాసన మండలి తెలియబరుస్తున్నది.

ఆయన అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సభ రెండు నిమిషాలు మౌనం పాటిస్తున్నది.

(అనంతరం సభ కొద్దిసేపు మౌనం పాటించింది. )

**(5) బడ్జెట్‌పై చర్చ కొనసాగింపు :**

శ్రీ డి.వి. సూర్యనారాయణరాజు : (స్థానిక సంస్థల నియోజక వర్గం – విశాఖపట్టణం) అధ్యక్షా, బడ్జెట్‌పై ప్రసంగించడానికి నాకు అవకాశం కల్పించిన మీకు నా ధన్యవాదములు. 2015–2016 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ రాష్ట్ర ప్రభుత్వం రూ.1,13,000 కోట్ల పైచిలుకు బడ్జెట్‌ని ప్రతిపాదించింది. ఇందులోని వాస్తవాల్లోకి వెళితే, క్రిందటి సంవత్సరం ప్రతిపాదించిన బడ్జెట్‌లో కూడా వాస్తవిక కేటాయింపులు చేయకుండా, కేంద్రం నుండి వచ్చే సహాయాన్ని కూడా పూర్తిగా రాబట్టుకోలేకపోయిందనే సంగతి తమకు మనవి చేస్తున్నాను. దాదాపు రూ.25,000 కోట్ల పైచిలుకు కేంద్రం నుండి రావాల్సి ఉంటే, అందులో కేవలం రూ.18,000 కోట్లు మాత్రమే రాబట్టుకోగలిగింది. ఇప్పుడైతే రాష్ట్రం విడిపోయింది. రాష్ట్రం విడిపోకముందే మన ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉంది, విడిపోతే ఏవిధంగా ఉంటుంది, ఏవిధమైన పరిస్థితులను ఎదుర్కొంటాము అన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని, మనమంతా కూడా రాష్ట్రం విడిపోకూడదని అనుకున్నాము. అయినప్పటికీ కూడా, రాష్ట్ర విభజన జరిగింది. అలాంటి పరిస్థితుల్లో ఆర్థిక లోటు గానీ, రాష్ట్రం ఇబ్బంది పడుతుందన్న సంగతులు తెలిసిన తరువాత కూడా ఎన్నికల్లో విపరీతమైన హామీలనిచ్చి, అధికారాన్ని కైవసం చేసుకుని, ఎన్నికలయ్యాక ఇవాళ, ఈ బడ్జెట్‌లో సరైన ప్రతిపాదనలు చేయకుండా కాలయాపన చేస్తూ, మాటలు చెప్పే పరిస్థితి నేడు ఈ బడ్జెట్‌లో కనిపిస్తోంది.

ఒక్క విషయం నేను మనవి చేయదల్చుకున్నాను. వ్యవసాయ ఋణాలను మాఫీ చేస్తామన్న ప్రభుత్వం ఇది. వ్యవసాయ ఋణాలన్నీ కలిపితే, దాదాపు రూ.87,000 కోట్లు ఉందన్న సంగతి మనకందరికీ తెలిసిన విషయమే. ఎన్నికల ముందు ఋణాలన్నీ మాఫీ చేస్తామని వారు చెప్పారు. కానీ, ఇవేళ పంట ఋణాలని మాత్రమే చెప్పి, ఆంక్షలు పెట్టి, ఎంత వరకు ఈ ఋణ మాఫీ భారాన్ని మనం తగ్గించుకోగలమా అన్న ఆలోచనతో చేస్తున్న ప్రయత్నాన్ని చూస్తుంటే, ఈ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని చెప్పకతప్పదు. ఎందుచేతనంటే, మొదటి సంవత్సరం ఐదు వేల కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించి, కొంతమంది రైతులకు వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం జరిగింది. రెండవ సంవత్సరం బడ్జెట్లో కూడా కొంతవరకు ప్రతిపాదించారు. మీరు ఆనాడు చెప్పిన మాటకి, ఇవాళ చెబుతున్న మాటలకి పొంతన లేదు.

ఒక్క విషయం మనవి చేస్తున్నాను. అసలు ఈ ప్రభుత్వం రైతు ఋణాలను మాఫీ చేస్తుందా? రూ.50,000 కోట్లు మాఫీ చేస్తుందా, రూ.60,000 కోట్లు చేస్తుందా అన్న దాంట్లో స్పష్టత కావాలని నేను మనవి చేస్తున్నాను. 5 సంవత్సరాల్లో మేము ఋణమాఫీ నిధుల్ని రైతులకిస్తామని చెప్పడం జరిగింది. మా లెక్కల ప్రకారం, ఇవాళ ప్రభుత్వం చెప్పిన దాని ప్రకారమే చూసుకుంటే, రమారమి సుమారు రూ.18,000 కోట్ల నుండి రూ.20,000 కోట్ల లోపే తప్ప, ఎక్కువ రుణ మాఫీ జరిగే అవకాశం కన్పించడం లేదని తమకు మనవి చేస్తున్నాను.

మ. 12.10

క్రిందటి ప్రభుత్వం కేంద్రంలో ఈ ఋణమాఫీ పథకాన్ని అమలుచేసేటప్పుడు రమారమి మన ఆంధ్ర రాష్ట్రం 23 జిల్లాలలోనూ కలిపి దగ్గర దగ్గర 13, 14వేల కోట్ల రూపాయల తరువాత

ఇన్సెంటివ్‌గా రూ.1800కోట్లు ఎటువంటి ఆకాంక్షలు లేకుండా ఒక తేదీపెట్టి ఆ తేదీకి ఎవరైతే ఋణం కట్టకుండా ఉన్నారో వాళ్ళందరికీ ఆ ఋణమాఫీ వర్తించే ఘనత గత ప్రభుత్వానికి కూడా దక్కిందనే సంగతి తమరికి మనవి చేస్తున్నాను. అదిగాకుండా ఇప్పుడు ఎన్నో ఆకాంక్షలు పెట్టుకున్నాం.

అలాగే మహిళల ఋణమాఫీ. మహిళల ఋణమాఫీకి సంబంధించి ఎన్నికలముందు ఒక్క పైసా కూడా మీరు కట్టక్కర్లేదు, వడ్డీతో సహా మేమే చెల్లిస్తామని చెప్పి వాగ్దానాలుచేసి 99 శాతం చక్కగా నడిచే ఈ సంఘాల్ని ఇవాళ 5శాతం, 10శాతం మాత్రమే వసూలు అయ్యేపరిస్థితికి ఈ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఎందుచేతనంటే రమారమి ఈ 13 జిల్లాలలో మహిళలకు వేలకోట్ల రూపాయాలు బ్యాంకులద్వారా రుణం తీసుకోవడం, ఆ రుణాలకు ముందున్న ప్రభుత్వం పావలావడ్డీకానీ, వడ్డీలేని రుణాలను కానీ ఇచ్చి ఎంతో ఆదుకునే పరిస్థితులలో రుణమాఫీని చేస్తానని చెప్పి, దానిని అమలుచేయకపోవడంవల్ల మహిళలు చాలా ఇబ్బందిపడుతున్నారు. ఎందుచేతనంటే కిందటి సంవత్సరం బడ్జెట్‌లో ఒక్కపైసాకూడా పెట్టలేదు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో చూసుకుంటే ఒక రూ.1000కోట్లను పెట్టామన్నారు. ప్రతి మహిళకూ రూ.10,000 ఇన్సెంటివ్ ఇస్తామంటున్నారు. దానిని చెల్లించాలంటే సుమారు రూ.7000కోట్ల నుంచి రూ.8000కోట్లవరకు అవసరమవుతుంది. కానీ రూ.1000కోట్లు మాత్రమే కేటాయిస్తే ఎన్ని సంవత్సరాల్లో వాళ్ళకు రుణమాఫీ అవుతుందో, వాళ్ళకి ఇన్సెంటివ్ ఎలా ఇస్తారో అర్థంకాని పరిస్థితి ఉంది. ఇవాళ వడ్డీలేని రుణంకోసం రుణగ్రహీతలు కొనుక్కున్న ఆస్తుల్ని బ్యాంకులు జమ చేస్తున్న పరిస్థితుల్లో మీరిచ్చిన రూ.10,000 ఇన్సెంటివ్ వడ్డీలకే సరిపోతుందనే సంగతిని ఈ ప్రభుత్వం గుర్తించాలని నేను మనవి చేస్తున్నాను.

ప్రభుత్వం దగ్గరదగ్గర రూ.25,000కోట్ల నుంచి రూ.30,000కోట్లకు లోటుంది. దానికి కేంద్రప్రభుత్వంమీద ఆధారపడ్డారు. కేంద్రప్రభుత్వం బిల్లులో పెట్టిన వాటని తీసుకురావడంలో విఫలమైందని చెప్పకతప్పదు. ఆంధ్రరాష్ట్రం నష్టపోతుందనే ఉద్దేశంతో విభజన తప్పనిపరిస్థితుల్లో గత ప్రభుత్వం కొన్నింటిని చట్టంలో పొందుపరిచి, కొన్నింటికి అక్కడి సభలో ప్రధానమంత్రిగారు వాగ్దానం ఇవ్వడం జరిగింది. ఆ ప్రభుత్వం చట్టంలో పెట్టిన అంశాలుకానీ, ఇచ్చిన హామీలనుకానీ ఇవాళ వారితో మిత్రపక్షమైన ప్రభుత్వం సాధించుకోలేకపోతోందని చెప్పకతప్పడంలేదు. ఏ విషయంలో చూసినా రాజధాని నిర్మాణం, రెవెన్యూలోటు, మనకు కేంద్రప్రభుత్వం ఇచ్చే విద్యాసంస్థలు, ఇలా ప్రతీదాంట్లోకూడా మనం కొంచెం ఇబ్బందిపడే పరిస్థితి ఉంది.

పోలవరం ప్రాజెక్టును 2018 సంవత్సరంకల్లా పూర్తిచేస్తామని చెప్తున్నారు. ఈ పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటివరకూ ఐదు నుంచి ఆరువేల కోట్ల రూపాయలవరకూ మనం ఖర్చుచేస్తే ఇంకా పద్ధెనిమిది, ఇరవైవేలకోట్ల రూపాయలు రావలసిన అవసరముంది. కానీ కేంద్ర బడ్జెట్‌లో రూ.100 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. అంటే మేమే కాదు, మా పిల్లలు కూడా ఈ పోలవరం ప్రాజెక్టు చూసే పరిస్థితి కనిపించడంలేదని అర్థమవుతోంది. మరి ఏ విధంగా దీనిని 2018 సంవత్సరానికి పూర్తిచేస్తామంటున్నారో అర్థమవని పరిస్థితుల్లో ఈ బడ్జెట్ ఉందని తమరికి నేను మనవి చేస్తున్నాను. ఇక ఈ ప్రాజెక్టు ఇలా ఉండగా మళ్ళీ వందలకోట్ల రూపాయలతో పట్టిసీమను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. అసలు ఏమిటి ఈ వైఖరి? ఈ పోలవరం ప్రాజెక్టు అయ్యాక, ఈ పట్టిసీమ ప్రాజెక్టు ఏమవుతుంది? దానిని ఏ విధంగా ముందుకు

తీసుకువెళ్తారు? అన్న సంగతికూడా స్పష్టంగా లేదు. లేకపోతే పోలవరం అంత త్వరగా అవ్వదనే ఉద్దేశంతోనే పట్టిసీమ ప్రాజెక్టును తీసుకువస్తున్నారేమో అని అర్థమవుతుంది. ఈపాటికే తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో గోదావరినదికి వరదలు వచ్చినప్పుడు తప్ప మిగతా సమయంలో చాలా ఇబ్బందిపడే పరిస్థితి ఉంది. కృష్ణా రెండవపంటకి కూడా నీళ్ళు ఇచ్చే పరిస్థితి కనిపించడంలేదు. ఇలాంటి పరిస్థితుల్లో కృష్ణాకు నీరిచ్చి అలాగే రాయలసీమ ప్రాంతానికి తీసుకురావలసిన అవసరముంది. కృష్ణానదికి వచ్చిన నీటి గురించి ఇతర రాష్ట్రాలతో కూడా ఇబ్బందులున్న పరిస్థితి ఉంది.

మిగిలిన విషయాలకువస్తే మౌలికసదుపాయాల కల్పన. ఇది ఈ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా తయారుచేయడానికి ప్రభుత్వం తీసుకున్నటువంటి ప్రణాళిక. మౌలిక సదుపాయాలను కల్పించడానికి రెండులక్షల కోట్ల రూపాయలు అవుతుందన్న సంగతి మనందరికీ తెలిసిన విషయమే. ఈ డబ్బులు ఎక్కడ్నుంచి తీసుకువస్తారు. ఒకవైపు రైతుల్ని రక్షిస్తామని, మరోవైపు మహిళలకి సాధికారత తీసుకువచ్చి ఎంతో అభివృద్ధి చేద్దామంటున్నాం. మహిళలకు ఇసుకరీచ్‌లలాంటివన్నీ కూడా అప్పజెప్పామంటున్నాం. ఇవాళ గ్రూపు లీడర్ రూ.500 ఇసుక తీసుకుంటే వారికి రూ.70 మాత్రమే వస్తుందన్న సంగతి గుర్తుంచుకోవాలి. 25 శాతం ఇస్తున్నారంటే ఖర్చులుపోతే రూ.280లు గ్రూపు లీడర్‌కు, రూ.70 మాత్రమే మహిళా సంఘాలకు వస్తుందన్న సంగతి తెలుసుకోవాల్సిన పరిస్థితి ఉంది. అంతేగాకుండా సీనరేజ్ ఎప్పుడూ గ్రామ పంచాయతీలకు, మండలపరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు సంబంధించినటువంటి విషయమన్న సంగతి ప్రభుత్వం మరిచిపోతోంది. అంతకుముందు ఎప్పుడొచ్చినా ఆ ఇసుకమీద వచ్చిన ఆదాయాన్నంతాకూడా ఈ మూడు స్థానికసంస్థలకు ఇచ్చే పరిస్థితి ఉండేది. ఆ పరిస్థితి నుంచి పక్కకు వచ్చి ఇక స్థానికసంస్థలకు కేవలం సీనరేజ్ ఛార్జెస్ అనేపేరు చెప్పి గ్రూపు లీడర్‌కు రూ.40 మాత్రమే ఈ జిల్లా పరిషత్తు, గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులకు ఇచ్చే పరిస్థితి కనిపిస్తోంది.

రాజధాని నిర్మాణం చేయాలి. రాజధాని నిర్మాణానికి ఏమాత్రం డబ్బు కేటాయిస్తున్నారో కూడా మనకు అర్థంకాని పరిస్థితుల్లో ఉన్నాం. మీరు పూలింగ్ పద్ధతిలో భూమిని తీసుకున్నందుకు మేమేమీ ఇబ్బంది పడడంలేదు. అయితే రైతుల్ని ఏ విధంగా ఆదుకుంటారు? రైతుల శ్రేయస్సు ఏ విధంగా చేస్తారు? అలాగే అక్కడున్న వృత్తిపనిచేసుకుంటున్న వారిని ఏ విధంగా అభివృద్ధి చేస్తారు. ఇవాళ రైతులకు మీరు పంట నష్ట పరిహారం సంవత్సరానికి ఇస్తామని చెప్తున్నారు. అక్కడ రైతుకూలీలు, చేనేత కార్మికులు, వారిమీద ఆధారపడే వ్యవసాయదారులున్నారు. వీరందరికీ కూడా ఏ పరిస్థితుల్లో న్యాయంచేస్తూ ముందుకు వెళతారోకూడా తెలియని పరిస్థితి ఉందని తమరికి మనవి చేస్తున్నాను. మాటలు చెప్పే బడ్జెట్‌గానే కనిపిస్తోంది. ఆచరణసాధ్యం కానటువంటి హామీలను ఇచ్చారు. బడ్జెట్‌లో ప్రతిపాదనలు చూస్తుంటే ఏ పనీకూడా పూర్తయ్యే పరిస్థితులు కనిపించడంలేదు.

మ. 12.20

ఏం చెప్పినా మేము చేస్తామని అంటున్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నామని తెలుసు. ఈ ఆర్థిక ఇబ్బందుల్లో నుండి బయట పడాలంటే కేంద్రసహాయం కావాలని ప్రభుత్వానికి తెలుసు.

కేంద్ర సహాయం తీసుకురాలేకపోగా, బడ్జెట్‌ను పెంచుకోలేకపోగా ఏ విధంగా ఇచ్చిన హామీలను పూర్తి చేస్తారని నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. క్రిందటి సంవత్సరం బడ్జెట్ చూస్తే, ఇచ్చినటువంటి గ్యాప్స్ ఎక్కడా పూరించలేదు. సుమారు నాలుగైదు వేల కోట్ల రూపాయలు బ్యాక్ అయినటువంటి పరిస్థితి కనిపిస్తున్నది. మరి ఈనాడు లక్షా పదమూడువేల కోట్ల బడ్జెట్ పెట్టి మభ్యపెట్టడం తప్ప ముందుకు వెళ్లే పరిస్థితి కనబడడం లేదని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. విచిత్రమేమిటంటే తాపీ మేస్త్రీలు, ఇతర లేబర్ చాలామంది కన్‌స్ట్రక్షన్స్ మీద ఆధారపడి ఉన్నారు. ఇసుక రేటు పెరిగింది. సిమెంట్ రేటు మరీ ఘోరంగా పెరిగింది. రూ.165లు ఉన్నటువంటి సిమెంట్ బస్తా రూ.360లు పెరిగింది. ఈ పరిస్థితులలో సభలో కూడా మేము ప్రస్తావించాము. అందుకు మిల్లర్లతో మాట్లాడాము, పది రూపాయలు, అయిదు రూపాయలు తగ్గిస్తామని చెబుతున్నారు. ఈ పరిస్థితులలో లేబర్ ఏ విధంగా బ్రతుకుతారో నాకైతే తెలియడం లేదు. ఇదే ప్రభుత్వం వారు గతంలో వ్యవసాయం లాభం లేదని అనుకున్నారు. మరి ఇవాళ వ్యవసాయాన్ని ఉన్నత స్థితికి తీసుకువస్తామని చెబుతున్నారు. గత ప్రభుత్వం ఆధార్ కార్డుల విధానం ప్రవేశపెడితే ఈ ప్రభుత్వం వారు వ్యతిరేకించారు. కానీ, ఈనాడు ప్రతిదీ ఆధార్ కార్డుకు అనుసంధానం చేసే పరిస్థితి కనిపిస్తున్నది. ఈ మధ్యనే సుప్రీంకోర్టు కూడా ప్రతిదానిని ఆధార్ కార్డుతో లింకప్ చేసి ప్రజలకు వచ్చేవాటిని ఆపవద్దని కూడా ఆదేశించింది.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : ఆధార్ కార్డుతో అనుసంధానం చేయడం మంచిదంటారా, కాదంటారా?

శ్రీ డి. వి. సూర్యనారాయణ రాజు : మంచిది. కానీ, ఆనాడు ఇదే ప్రభుత్వం వ్యతిరేకించింది కానీ, నేడు ఉపయోగించుకుంటోందని నేను మనవి చేస్తున్నాను. కౌన్సిల్‌ను రద్దు చేసింది కూడా ఈ ప్రభుత్వమే. కాంగ్రెస్ కౌన్సిల్ కావాలని మళ్లీ తీసుకురావడం జరిగింది. కౌన్సిల్ సభ్యుల సంఖ్యను కూడా పెంచాలని తమద్వారా నేను కోరుతున్నాను. విద్యుత్తు విషయానికి వస్తే, గత ప్రభుత్వం రైతులకు నిరంతరాయంగా 7 గంటలు ఇస్తామని అన్నప్పుడు ఇది అవదు అన్న ఇప్పటి ప్రభుత్వం మరి 9 గంటలు రైతులకు నిరంతరాయంగా విద్యుత్తునిస్తామనడాన్ని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. స్వర్గీయ శ్రీ ఎన్.టి. రామారావుగారు రెండు రూపాయలకు కిలో బియ్యం అనే మహత్తర పథకాన్ని ప్రవేశపెట్టారు. మరి అదే ప్రభుత్వం రూ.5లు చేసింది మళ్లీ ఇదే ప్రభుత్వం ఒక్క రూపాయికి ఇచ్చే పరిస్థితికి వచ్చిందనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. అధికారంలో ఉంటే ఒకలాగా చెప్పడం, అధికారంలో లేకపోతే మరొకలాగా ఉండడం వల్ల ప్రజలు అయోమయంలో పడుతున్నారనే సంగతి మనవి చేస్తున్నాను. ఏదేమైనప్పటికీ ధరలను ఏ విధంగా నియంత్రించగలరు? వ్యవసాయాన్ని ఏ విధంగా ముందుకు తీసుకురాగలరని నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వ్యవసాయానికి దగ్గర దగ్గర రూ.15 నుండి 16వేల కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించారు. నదుల అనుసంధానానికి మన వద్ద ఉన్న నిధులు ఏమిటి, ఏ విధంగా పూర్తి చేయగలరని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇంకా ఎన్నో వాగ్దానాలు చేశారు. నిరుద్యోగ భృతి అన్నారు. అందరికీ ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. అన్నిటికంటే విచిత్రమైన సంగతి ఏమిటంటే, ఎమ్‌సెట్ పరీక్షకు సంబంధించి పది సంవత్సరాలు రెండు రాష్ట్రాలు కలిసి ఒకే ఎమ్‌సెట్ విధానం ఉండాలి, రాష్ట్రం అంతా ఒకే విధంగా ఉండాలని స్పష్టంగా కేంద్రం యాక్టు పెట్టినప్పటికీ దానిని కూడా సాధించలేకపోయింది ఈ ప్రభుత్వం అని నేను తెలియచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః దయచేసి ముగించండి.

శ్రీ డి.వి. సూర్యనారాయణ రాజు ః ఏది ఏమైనప్పటికీ ఈ బడ్జెట్‌ని ఏ విధంగా బలపరచాలో మాకైతే అర్థం కావడం లేదని మనవి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః సభ్యులందరినీ సమయపాలన పాటించవలసిందిగా కోరుతున్నాను. కేటాయించిన సమయం కంటే ఎక్కువ సమయం ఇవ్వడానికి అవకాశం లేదు. Within the time frame, whatever main points you wish to focus, please focus. Let there be no prolonged speeches. Sarmagaru, 20 minutes.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, తమరు కేటాయించిన సమయంలోనే ముగించడానికి ప్రయత్నిస్తాను. ఈ బడ్జెట్‌లో మొట్టమొదటే కొన్ని ప్రతికూల అంశాలను పేర్కొన్నారు. హుద్‌హుద్ తుఫాను, కరువు, రాష్ట్ర విభజన వల్ల వచ్చినటువంటి ఇబ్బందులు, కేంద్రం నుండి ఆశించిన సహాయం అందని నేపథ్యంలో వచ్చిన పరిమితులు వంటి నాలుగు అంశాలను పేర్కొన్నారు. అయినా సుమారు లక్షా పదమూడు వేల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మాలాంటివాళ్లకు, ప్రజలకు అర్థం కావలసినటువంటి విషయం ఏమిటంటే, విభజన వల్ల మనం పడుతున్న ఇబ్బందులను దృ ష్టిలో ఉంచుకుని ఏ విధంగా ఆర్థిక వనరులు తగ్గాయి, ఎక్కడెక్కడ తగ్గాయి, గతంతో పోల్చుకున్నప్పుడు ఏ ఆదాయాలు తగ్గాయనేది కూడా తెలియాలి. పది శాతం పైన గ్రోత్ రేటును anticipate చేస్తున్నాము. అదెక్కడ వస్తుందనేది కూడా తెలియాలి. బడ్జెట్ చివర ఆర్థిక మంత్రిగారు మహాత్మాగాంధీగారి మాటతో ముగించారు – "నిజమైన సైనికుడు విజయమెట్లా సిద్ధిస్తుందా అని వాదిస్తూ కూర్చోడు. తాను నిర్వహించవలసిన పాత్రను సవినయంగా నిర్వహిస్తే ఏదో ఒక విధంగా యుద్ధంలో విజయం సాధ్యపడి తీరుతుందనే అతడు నమ్ముతాడు. మనలో ప్రతి ఒక్కరం ఈ స్ఫూర్తితోనే పనిచేయాలి. భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలుసుకోవడం మన వల్ల కాకపోవచ్చు, కానీ మనలో ప్రతి ఒక్కరం మన పాత్ర సక్రమంగా పోషించడం మాత్రం మన చేతుల్లో ఉన్నదే." అది సైనికుడికి సంబంధించినటువంటిది. కానీ, సైన్యం తాలూకు కమాండెంట్ ఎలాగోలా గెలుద్దామని నడిపితే మాత్రం యుద్ధంలో ఘోరంగా ఓడిపోతాము. Commandant should have a clear strategy. యుద్ధం నడిపే నాయకుడికి స్ట్రాటజీ ఉండాలి. బడ్జెట్‌లో గ్రోత్‌కి సంబంధించిన స్ట్రాటజీ ఏమిటి? నాకున్న సందేహం ఏమిటంటే – గత సంవత్సరం రెవెన్యూ లోటు మనం ప్రతిపాదించింది ఎక్కువే ఉంది కానీ, వాళ్లు ఇచ్చింది రూ.22,113 కోట్లు మాత్రమే అని చెప్పారు. ఈ సంవత్సరం ఇంకొక కొత్త మార్పు వచ్చింది. రాష్ట్రాల యొక్క వాటాని మొత్తంగానే పెంచి కేంద్రం ఇచ్చేటటువంటి ఆర్థిక సహాయాన్ని తగ్గించే విధంగా కేంద్రం ఒక కొత్త వైఖరిని తీసుకుంది. దీని ఇంపాక్ట్ ఏమిటి? గత సంవత్సరం 14వ ఫైనాన్స్ కమీషన్ ఇచ్చిన రికమండేషన్‌కు అనుగుణంగానే కేంద్రం వ్యవహరించింది. ఈ సారి 14 ఫైనాన్స్ కమీషన్ రికమండేషన్‌కు అనుగుణంగానే రాష్ట్రాల వాటా ఇంత అని పెంచి మీ బాధ్యత తగ్గింది మీరు చేతులు దులుపుకోండని కేంద్రానికి సలహా చెప్పింది. కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ కమీషన్‌ను కూడా రద్దు చేసి 'నీతి ఆయోగ్' అని కొత్తగా పెట్టింది. అది డబ్బులు ఇచ్చేది కాదు, మాటలు ఇచ్చి పుచ్చుకునేది తప్ప డబ్బులేమీ రావు. కాబట్టి గత సంవత్సరం వచ్చినటువంటి రెవెన్యూ లోటు కాంపెన్సేషన్ ఈ సంవత్సరం వస్తుందనేదేముంది? బడ్జెట్ ప్రసంగం చివర్లో ఒక మాట చెప్పారు. 2013-14కి రెవెన్యూ సర్‌ప్లస్ ఉంది, 2014 -15 సంవత్సరానికి రివైజ్‌డ్ ఎస్టిమేట్స్ ప్రకారం రూ.14,242కోట్లు రెవెన్యూ లోటు ఉందని చెప్పారు. కేంద్రప్రభుత్వం

ఇవ్వాలనుకున్న సహాయం అంతా ఇచ్చిన తరువాత రూ.14,242కోట్లు లోటు ఉంది. ఈ సంవత్సరం మళ్లీ రూ.7,300కోట్లు రెవెన్యూ లోటు అని అన్నారు. ఇదెలా పూడుస్తారు? మాకు సంబంధించి ఇది చాలా కీలకమైన ప్రశ్న అని నేను అనుకుంటున్నాను. బడ్జెట్‌లో ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాల క్రింద గ్రాంట్ ఉంటుంది. వాళ్లకు రిలీజ్ కాదు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాలు అని బడ్జెట్‌లో ప్రొవిజన్ ఉంటుంది కానీ వాళ్లకు రిలీజ్ కాదు.

మ. 12.30

ఏదైతే బడ్జెట్‌లో చూపించారో చివరకు ఆ నిధులను విడుదల చేయడంలేదు. చివరకు, గతంలో శాసనసభ్యులు, శాసనపరిషత్ సభ్యులకు ఇచ్చే నియోజకవర్గ అభివృద్ధి నిధులను కూడా డబ్బులు లేవని విడుదల చేయలేదు. మరి, బడ్జెట్ అర్థం ఏమిటి? ఈ సంవత్సరం దీనిమీద ఇంత ఖర్చు చేయాలి అని అనుకున్నాక ఆ సంవత్సరం ముగిసేలోగా ఆ నిధులను విడుదల చేయాలి కదా? ఆ విధంగా ఎందుకు జరగడం లేదు? దీనికి కారణం ఏమిటంటే, కృత్రిమంగా వనరులను ఎక్కువగా చూపిస్తున్నాము. సంక్షేమ పథకాలపై ఆర్థికశాఖా మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వగలరా? ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకంలో ఎన్ని బకాయిలు ఉన్నాయి? జీతాల బకాయిలు ఎంతెంత ఉన్నాయి? గృహనిర్మాణాలకు సంబంధించి బకాయిలు ఎన్ని ఉన్నాయి? ఇది సంక్షేమరాజ్యం అని చెప్పుకున్నారు. ఆ సంక్షేమ పథకాల క్రింద ప్రజలకు చెల్లించవలసిన బకాయిల గురించి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వగలిగే పరిస్థితిలో ప్రభుత్వం ఉందా?

అధ్యక్షా, పారదర్శకత, సమర్థత, జవాబుదారీతనం లాంటి పదాలను చాలా గొప్పగా చెప్పారు. ఫలానా మెడికల్ డిపార్టుమెంటులో ఇన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని నింపుతారా అని అడిగితే, ఆర్థికశాఖ నుంచి క్లియరెన్స్ లేదని చెబుతారు. బడ్జెట్‌లో ఇన్ని పోస్టులు, ఇంత జీతం అని చూపిస్తారు. ఆ విధంగా చూపించాక మళ్లీ ఆర్థికశాఖ క్లియరెన్స్ ఏమిటి? బడ్జెట్ ఇక్కడ ఆమోదం పొందిన తర్వాత మళ్లీ ఆర్థికశాఖ క్లియరెన్స్ అంటే అర్థం ఏమిటంటే, మనకు రావలసిన ఆదాయం రాకుండానే వారు అక్కడ మూతలు బిగించేస్తున్నారు. ఆదాయం రావడం లేదు. వాస్తవ పరిస్థితిని రిప్రజెంట్ చేయకుండా మేము ఎక్కువగా చేయగలమని చూపించి వాళ్లు చేయగలిగిందే చేస్తున్నారు. అందువల్ల ఏమౌతుందంటే, ఎవరికి నోరు లేదో, ఎవరు మెతకగా ఉంటున్నారో, ఎవరు మీక్ పీపుల్‌గా ఉంటున్నారో వారికి రావలసిన వాటా సంవత్సరాంతానికి రావడం లేదు. కాంట్రాక్టు మరియు పొరుగుసేవల సిబ్బంది జీతాలు నెలల తరబడి ఎందుకు బకాయి ఉంటాయి? ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు ఎందుకు బకాయి ఉంటాయి? చాలామందికి పెన్షన్ సెటిల్‌మెంట్లు సమయానికి ఎందుకు కావడంలేదు? మిగిలిన మంత్రులంతా హామీలను ఇస్తారు. ఆర్థికశాఖ మాత్రం ఆ హామీల అమలు జరగకుండా అడ్డుపడి ప్రభుత్వానికి రెవెన్యూలోటు లేకుండా, ఆర్థిక సంక్షోభం రాకుండా చూసే పనిలో ఉంటోంది. పాపమంతా ఆర్థికశాఖకు, పుణ్యమంతా ఇతరశాఖలకు అన్నట్లుగా ఇదొక పని విభజన మాదిరిగా ఉంది. ఇది పారదర్శకంగా లేదు. ఒకసారి బడ్జెట్‌లో ఆమోదం పొందాక సంవత్సరాంతంలోగా ఖర్చు కావాలనేదానికి ఏదైనా మెకానిజం ఉన్నదా, మంత్రిగారు దీనికోసం ఏదైనా రూపొందించగలరా అని నేను తమరిద్వారా వారిని అడుగుతున్నాను.

రెండవది, కేంద్రం యొక్క సహాయం మనకు తగ్గిపోతున్న నేపథ్యంలో ఈ రాష్ట్రప్రభుత్వం యొక్క వ్యూహం ఏమిటి? ఇందులో ఎక్కడా స్పెసిఫిక్‌గా లేదు. There is no strategy. అది ఒక

ఆశ మాత్రమే. మనకు ప్రధానంగా, ఈ పరిమితులు, వీటన్నింటి నేపథ్యంలో కొంత పెరుగుదల వ్యవసాయంలో ఉంది. కానీ, పరిశ్రమల రంగంలో, సేవారంగంలో నెగిటివ్ గ్రోత్ ఉందని బడ్జెట్‌లోనే ఒప్పుకున్నారు. ఈసంవత్సరం ఆ ట్రెండ్ మారడానికి ఏదైనా అవకాశం ఉందా? ఒకవేళ ఉంటే, దానికి ప్రాతిపదిక ఏమిటి? ఒక నమ్మకం కలగాలి కదా? నిజానికి, ఈ సంవత్సరం కరువు చాలా తీవ్రంగా ఉన్నందువల్ల గతంలో ఉన్న వ్యవసాయ వృద్ధిరేటు కొనసాగుతుందనే నమ్మకం లేదు. సాగుచేసుకునే భూమి విస్తీర్ణం చాలావరకూ తగ్గిపోతోంది. మరొక విషయం, పరిశ్రమల వృద్ధి రేటుకు, మాన్యుఫాక్చరింగ్ రంగంలో దేశం మొత్తం మీద చాలా ఆందోళనకరమైన పరిస్థితి ఉంది. మాన్యుఫాక్చరింగ్ రంగంలో వృద్ధిరేటు నిలవడం లేదు. ఈ రెండు రంగాలు బాగుపడకుండా సేవారంగంలో వృద్ధిరేటు పెరగదు. తృతీయ రంగం ఎప్పుడూ కూడా ప్రైమరీ మరియు సెకండరీ రంగం తాలూకా వృద్ధిపైననే లాంగ్ రేంజ్‌లో ఆధారపడి ఉంటుంది. ఒకవేళ ఎప్పుడైనా గ్రోత్ వస్తే అది ఆర్టిఫిషియల్ గ్రోత్ మాత్రమే అవుతుంది.

మనం ఐ.టి. రంగం అభివృద్ధి గురించి చాలా మాట్లాడుతున్నాము. కానీ, ఐ.టి.రంగం ప్రపంచం మొత్తం మీద ఒక పెనుమార్పుకు లోనవుతోంది. దానిని మనం గమనించాలి. అందులో ఏమిటంటే, ఎక్కువగా జీతాలు చెల్లించే ప్రోగ్రామింగ్‌కు సంబంధించిన ఉద్యోగాలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ అమెరికా దేశంలో ఉన్న కంపెనీలు మనిషి చేసే పనులు కంప్యూటర్లే చేసే విధంగా స్విచ్ ఓవర్ చేస్తున్నారు. ఉదాహరణకు, నెలకు రూ. 1.00 లక్షలు లేదా రూ. 1.50 లక్షలు జీతంగా తీసుకుని ఉద్యోగులు చేసే పనులు ఇప్పుడు కంప్యూటర్‌కు షిఫ్ట్ అవుతున్నాయి. రూ. 10 వేలు లేదా రూ. 15 వేలు జీతాలిచ్చే డేటా ఎంట్రీ పనులు విషయత్నాంకు, చైనాకు, దక్షిణాసియా దేశాలకు మనకంటే తక్కువ జీతాలకు పనిచేసే వారి వద్దకు పోతున్నాయి. బెంగుళూరులో ప్రతిరోజూ 200 నుంచి 400 మంది ఉద్యోగులకు పింక్ స్లిప్పులిచ్చి ఇళ్లకు పంపిస్తున్నారు. హైదరాబాదులో కూడా గ్రోత్ లేదు. మరి, ఐ.టి.రంగాన్ని ఉపాధి కల్పనకు ఒక ప్రధాన రంగంగా ఇందులో చెప్పారు. అంటే, ఐ.టి. రంగం యొక్క ప్రస్తుత ట్రెండ్‌ను అధ్యయనం చేసి చెప్పారా లేకపోతే ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చెప్పారా? Government should come out with some concrete reply. అందుకని, ఐ.టి.రంగంలో గ్రోత్‌కు ప్రావిజన్ ఏమిటి ? పెద్ద జీతాలు వచ్చే ఉద్యోగాలు అమెరికాకు తరలిపోతున్నాయి. They are getting centralized. Less salaries jobs are getting diverted to other countries where labour costs are cheap. కాబట్టి, భారతదేశం నుంచి ఉద్యోగాలు తరలిపోతున్న నేపథ్యంలో ఐ.టి. రంగంలో మేము వృద్ధిని సాధిస్తాము, మేము సమావేశాలను నిర్వహించామని అంటే, విశాఖపట్నంలో ముఖ్యమంత్రిగారు పెట్టిన మీటింగులు మేము చూశాము. వాటి ఫలితాలను కూడా చూశాము. మీటింగులు తప్ప ఫలితం పెద్దగా లేదు. ఎందుకంటే, పెట్టుబడిదారులు మనం ఎన్ని రాయితీలిస్తాము, వారికి ఎంత లాభం వస్తుందనే దానిని బట్టి ఇక్కడకు వస్తారు. లాభం రాకపోతే మనం ఎన్ని రాయితీలు ఇచ్చినా వారు ఇక్కడకు రారు. ఎందుకంటే, వారి పెట్టుబడికి లాభం రావాలి కదా? కాబట్టి, స్థిరమైన వృద్ధి లేకుండా ఐ.టి. రంగంలో ఎవరు పెట్టుబడి పెడతారు? ఉద్యోగాలు ఎలా వస్తాయి? ఉద్యోగాలు లేకుండా, మాన్యుఫాక్చరింగ్ సెక్టార్‌లో పెట్టుబడులు లేకుండా, ప్రజల కొనుగోలు శక్తి పెరగకుండా వృద్ధిరేటు ఎలా సాధిస్తారు? నేను కామన్‌సెన్స్ పాయింట్ నుంచి అడుగుతున్నాను. దానికి గ్యారంటీ ఇచ్చేటటువంటివేవీ లేవు. ఎందుకు లేవంటే, ప్రభుత్వం ఆ బాధ్యత నుంచి తప్పుకుంటోంది. నా బేసిక్ విమర్శ ఏమిటంటే, ప్రభుత్వం అభివృద్ధి సాధనకు చోదకశక్తిగా ప్రయివేటు పెట్టుబడిమీద ఆధారపడే వ్యూహం ఇందులో ఉంది తప్ప ప్రభుత్వమే బాధ్యత తీసుకుని ఉద్యోగాల కల్పనకు తోడ్పడే పనేదీ చేయడంలేదు.

ఒకటి, ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీలు నింపేటటువంటి ప్రతిపాదన లేదు. లక్షకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని నింపడానికి ఎటువంటి ప్రతిపాదన లేదు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ఏమి చేస్తారనేది పూర్తిగా నిశ్శబ్దంగా ఉన్నారు. ఉపాధ్యాయ ఖాళీలు కూడా 1/3 వ వంతు ఖాళీలు మాత్రమే నింపుతున్నారు. మిగిలిన క్లాస్ – IV ఉద్యోగాల సంగతి ఏమిటి? మెడికల్ డిపార్టుమెంటులో ఎన్ని ఖాళీలు నింపుతారు? అనేక ఇతర శాఖల్లో వేలాది ఖాళీల సంగతి ఏమిటి? వీటన్నింటి గురించి హామీ లేదు. ప్రభుత్వ ఉద్యోగాలు నింపే పనిలో లేరు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎప్పటినుంచో పనిచేస్తున్న కాంట్రాక్టు, పొరుగుసేవల సిబ్బందిని రెగ్యులరైజ్ చేసే ప్రతిపాదన లేదు. ఇవన్నీ ఉంటే, వారికి కొనుగోలు శక్తి పెరుగుతుంది. కొనుగోలు శక్తి పెరిగితే, మార్కెట్‌లో డిమాండు పెరుగుతుంది. వృద్ధిరేటుకు ఒక బేసిస్ ఫార్మ్ అవుతుంది. మీరు ఒక ఉద్యోగికి రూ. 20 వేలు జీతమిస్తే, ఆ ఉద్యోగి ఏమీ దాచుకోడు. ఆ రూ. 20 వేలు మార్కెట్‌లోకి వస్తాయి. మార్కెట్‌లో డిమాండు పెరుగుతుంది, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. వారి జీతాలు కుదిస్తున్నకొద్దీ ఎకానమీ కుచించుకుపోతుంది తప్ప పెరగదు. ఉద్యోగుల జీతాల మీద మిగల్చడం ద్వారా అభివృద్ధి సాధిస్తామనేది చాలా తప్పుడు లెక్క. ప్రపంచంలో ఎక్కడా ఈ విధంగా ప్రభుత్వాలు లాభం పొందలేదు. ఆంధ్రప్రదేశ్ దానికతీతంగా ఉండలేదు. కాబట్టి, జీతాలు పెంచే ప్రతిపాదన, రెగ్యులరైజ్ చేసే ప్రతిపాదన ప్రభుత్వమే మౌలికసదుపాయాలను భారీఎత్తున చేపట్టే ప్రతిపాదనలు ఇందులో లేవు. ఏమున్నా అవి ప్రయివేటు రంగానికే పెడుతున్నారు.

పబ్లిక్ ప్రయివేటు పార్టనర్‌షిప్‌కు మా విశాఖపట్నంలో ఒక అద్భుతమైన ఉదాహరణ ఉంది. శ్రీ చంద్రబాబునాయుడుగారి బ్రెయిన్ చైల్డ్ అది. ఆ అనుభవాన్నే నేను చెబుతున్నాను. అది గంగవరం పోర్టు, ఆ పోర్టు జాయింట్ మేనేజ్‌మెంట్ కలిగి ఉంది. ప్రభుత్వ వాటాగా భూమిని ఇవ్వడానికి, కొంత పునరావాసం కల్పించడానికి అయ్యే ఖర్చు బాధ్యతను ప్రభుత్వం భరిస్తుంది. మిగతా పెట్టుబడిని ప్రయివేటు కంపెనీ అయిన గంగవరం పోర్టు వారు పెట్టాలి. వారు ఏమి చేశారంటే, 300 ఎకరాల భూమి వారికి అవసరమైతే, 1200 ఎకరాలను వారు అలాట్ చేయించుకున్నారు. ఆ 1200 ఎకరాలను బ్యాంకులో తాకట్టు పెట్టారు. వారికి ఆ హక్కు లేదు. ఎందుకంటే, అది ప్రభుత్వం యొక్క ఆస్తి. కానీ, దానిని వారు తాకట్టు పెట్టేశారు. బ్యాంకులు ఇచ్చిన అప్పుతో 3 బెర్త్‌లను కట్టారు. అది మళ్లీ ఉమ్మడి ఆస్తిగా అవుతుంది. కానీ, మళ్లీ వారు దానిని తాకట్టుపెట్టి డబ్బు తెచ్చి మరో 4 బెర్త్‌లను కట్టారు. డబ్బు మనది, అప్పులిచ్చిన బ్యాంకులు జాతీయ బ్యాంకులు, భూమి మనది, పునరావాసానికి రూ. 157 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. గంగవరం పోర్టు మేనేజ్‌మెంట్ జేబులోనుంచి ఒక్కరూపాయి కూడా తీసి ఖర్చుచేయలేదు. ప్రభుత్వం లాభాల్లో వాటా ఒక్కరూపాయి కూడా ఇంతవరకూ చెల్లించలేదు. అక్కడ నివసించే వారికి ఎవరికీ ఆ మేనేజ్‌మెంట్ ఉద్యోగాలు ఇవ్వడం లేదు. ఏమి గ్రోత్ అది? మనం చెప్పుకునే ఉమ్మడి రంగం గానీ, పబ్లిక్, ప్రయివేటు భాగస్వామ్యంగానీ ఇదే అయితే ఇందులో గ్రోత్ రాదు. ఆ ప్రక్కన ఉన్నటువంటి ప్రభుత్వపోర్టు, విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ సుమారు 14 వేల ఉద్యోగాలు కల్పించినచోట వీరు 4000 ఉద్యోగాలను కల్పించి, వాటిలో స్థానికులకు కేవలం 400 మందికి మాత్రమే తాత్కాలిక ఉద్యోగాలు కల్పించి ఇదే అభివృద్ధి అంటే ఏ ప్రజలు దీనిని అంగీకరిస్తారు లేదా హర్షిస్తారు?

మ. 12.40

ఇదేనా మన అభివృద్ధియొక్క సూచిక. ఇలా అయితే మనుగడ ఉంటుందా? లోపల పారిశ్రామిక అభివృద్ధి పెరిగితే మనం నిర్మించాలనుకున్న పోర్టులకు డిమాండు వస్తుంది. అలాలేదు. అలాగే మౌలిక సదుపాయాలు లేదు. మేము చాలాకాలం నుంచి వాటిగురించి అడుగుతున్నాం.

అలాగే విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో ఉక్కు తయారవుతుంది. కానీ రైలు యాక్సిల్స్ తయారుచేసే పరిశ్రమ ఉత్తరప్రదేశ్‌లోనూ, రైలు చక్రాలు తయారుచేసే పరిశ్రమ బెంగాల్‌లో పెట్టే ప్రతిపాదన ఉంది. ఒక్కో పరిశ్రమద్వారా 5000 ఉద్యోగాలు వచ్చే అవకాశాలున్నాయి. మన ప్రభుత్వం కేంద్రంతో ఉన్న సాన్నిహిత్యం రీత్యా ఉత్తరప్రదేశ్, బెంగాల్‌లో ఆ పరిశ్రమలు వద్దని, మన రాష్ట్రంలో వెనుకబడిన ఉత్తరాంధ్రలోకానీ, రాయలసీమలోకానీ పెడదామనే ప్రతిపాదన తేవాలి కదా. దీనివల్ల శాశ్వత ప్రాతిపదికన దీర్ఘకాలం ఉండే 10,000 ఉద్యోగాలు వచ్చేవి. అలాగే ఉక్కు ఇక్కడే తయారువుతుంది కాబట్టి రవాణాఖర్చుకూడా తగ్గి ఆ ఉద్యోగాలు మన రాష్ట్రానికి లభించే అవకాశముంటుంది. ఈ ప్రతిపాదన ప్రభుత్వం ముందుంచి సంవత్సరం దాటిపోయింది. అయినా అటువంటి ప్రతిపాదన ఏదీ ఇందులో ఆలోచించలేదు. ప్రభుత్వ చొరవతో ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు, ప్రతిపాదనలు ఏమీ ఇందులో లేవు. ప్రభుత్వం చొరవతో మౌలిక సదుపాయాలు కల్పించే ఏ ప్రతిపాదన అయినా పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్‌తో అయినా ఉంది.

చివరికి ఎంత అన్యాయమంటే, క్రీడలకు ఉండే అవకాశాలు, సదుపాయాలన్నీ కూడా రాష్ట్రం విడిపోయిన తరువాత హైదరాబాద్‌లోనే ఉంది. మనం ఇప్పుడు విజయవాడలో కానీ, విశాఖపట్నంలో కానీ లేక ఇతర ఏదైనా పెద్ద నగరాల్లో క్రీడా కేంద్రాలు నిర్మించుకోవాలి. అయితే ఈ పనికూడా కార్పొరేట్ సామాజిక బాధ్యతద్వారా నిర్మించాలనే ప్రతిపాదన ఇందులో ఉంది తప్ప ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి డబ్బులు ఖర్చుపెడుతుందనే పదంలేదు. అంటే కార్పొరేట్ దయతోనే ఆడాలి. వారు ఇవ్వకపోతే మనం ఆడే పరిస్థితి లేదు. రహదార్లమీద ఆడుకోవాల్సిందే.

అందుకే నాకర్థమైనంతవరకూ బడ్జెట్ లక్ష్యమేమంటే కార్పొరేట్ సంస్థలు దయతలచి మనల్నేమైనా అభివృద్ధిచేస్తే అభివృద్ధి చేయాలే తప్ప, ప్రభుత్వం మాత్రం ఆ సంక్షేమ పథకాలకు, ఆ ఉన్న పరిమితమైన డబ్బుల్ని పంచుకుంటూ ఆ కీచులాటల్లో కాలక్షేపం చేయడంలాగా ఉంది తప్ప ఇది రాష్ట్రానికి ఒక దిశ నిర్దేశించి ఈ మార్గంలో మనం అభివృద్ధి చెందుదామనే లక్ష్యం ఉన్నట్లు కనబడడంలేదు.

విజన్–2029, విజన్–2050 అన్నారు. 7 మిషన్లు, 5 గ్రిడ్లు అన్నారు. వీటిగురించి అర్థంకాక ప్రజలు గందరగోళం పడడమేతప్ప దీని నుంచి ఒరిగేదేమీ లేదు. అలాగే విభజనలో రాష్ట్ర కార్పొరేషన్లు మనకు ఏమి వచ్చాయి. వాటినుంచి ఆస్తులు, అప్పులు ఏం వచ్చాయి. ఆ ప్రాసెస్ ఏమిటనేది తెలియదు. మిగిలిన రాష్ట్రాల కార్పొరేషన్లు ఉన్నాయి. అందులో కొన్ని బలహీనపడి, మూతపడే పరిస్థితికి రాగా, ఒక అయిదో, ఆరో మాత్రం ఉన్నాయి. మిగిలిన ప్రభుత్వరంగ సంస్థల పరిస్థితి ఏమిటి? వాటితో మనకు ఆస్తులు, అప్పులు ఏం వస్తాయి? ఆ పంపకం ఎలా జరిగింది? వాటి నిర్వహణ బాధ్యతకూడా మనదే కదా అనే ప్రతిపాదన, ఆలోచన ఇందులో ఏమీలేదు.

అలాగే ఉద్యోగకల్పన అనేది ఒక లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకోలేదు. పరిశ్రమలు వచ్చి కాకతాళియంగా ఉద్యోగాలు వస్తే రావాలి అంతే. ఇది సరైనది కాదు. ఉదాః లక్షా ఇరవైవేల కోట్ల

రూపాయల పెట్టుబడితో శ్రీకాకుళంలోని కొవ్వాడ దగ్గర అణు విద్యుత్ ప్లాంట్ పెట్టాలనుకున్నారు. అంత పెద్ద ప్లాంట్‌కు వచ్చే ఉద్యోగాలు చూస్తే నాలుగైదు వందలకు మించిలేవు. అవి కూడా స్థానికులకు రావు. ఆటమిక్ ఎనర్జీలో నిపుణులకు మాత్రమే వస్తాయి. ఒక 50మంది స్థానికుల వరకు వాచ్‌మెన్ ఉద్యోగాలు వస్తాయి. మరి ఇందులో ఉపాధికల్పనకు ఆస్కారం ఏముంది? కాకపోతే లక్షా ఇరవైవేల కోట్ల రూపాయలు మన రాష్ట్రం పెట్టే పెట్టుబడి కాదు కాబట్టి మనకు వెంటనే ఆందోళన కలగకపోవచ్చు. కానీ అన్ని లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టినప్పుడు ఎన్ని లక్షల ఉద్యోగాలు రావాలి.

గత సమావేశాలలో పెట్రో కారిడార్ గురించి మాట్లాడారు. ఆ ప్రతిపాదనలేమీ ఇందులో లేవు. తీర ప్రాంతంమీద ఒక పెద్ద విస్తారమైనటువంటి 200 మీటర్ల రహదారి వేస్తామనే ప్రతిపాదన అంతకుముందు పెట్టుకున్నారు. ఇప్పుడు బడ్జెట్‌లో దానిగురించి ఏమీ లేదు. రాయలసీమ అభివృద్ధికి సంబంధించికూడా ఏమీలేదు.

నీటిపారుదల విషయానికివస్తే, పోలవరం ప్రాజెక్టు 2018 సంవత్సరానికి పూర్తిచేస్తామన్నారు. అలాంటప్పుడు పట్టిసీమను ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పటికి పూర్తిచేస్తారు? పోలవరం పూర్తి అవగానే ఈ పట్టిసీమ ప్రాజెక్టు యంత్రాలు, పంపుల పద్ధతి అంతా తీసేసుకుని వెళ్ళిపోతామంటున్నారు. అది తెలివైన పెట్టుబడి అవుతుందా? పోలవరం అనేదానిని అటకెక్కించడానికే పట్టిసీమను ముందుకు తెచ్చారా అని నాకనిపిస్తోంది. పట్టిసీమ మంచిదా, కాదా, పోలవరం మంచిదా, కాదా అనేది నా ఉద్దేశం కాదు. పోలవరమనేదానిని అలా కాగితం మీద చూపిస్తూ, అదొక బ్రహ్మపదార్థంలాగా ఎప్పటికీ మన చేతికి చిక్కనటువంటి విషయంలా మారుస్తున్నారు. పట్టిసీమలో ఇన్నినీళ్ళు పట్టుకుంటే ఆ నీళ్ళు మనకు దక్కుతాయి. కానీ అదికూడా అంతరాష్ట్ర వివాదానికి సంబంధించిన ప్రాజెక్టు. ఇది ఒక అనాలోచితమైన వ్యవహారంగా కనబడుతోంది. అందులో సుదూరమైన ఆలోచన ఏదైనా ఉంటే దానిమీద ఒక సవివరమైన నివేదికను ఈ సభలో పెడితే ప్రభుత్వం వారి ఆలోచన ఏమిటనేది మాకు అర్థమవుతుంది. యథావిధిగా రాయలసీమకు సంబంధించిన హంద్రీనీవా వెనక్కుపోయింది. ఉత్తరాంధ్రకు సంబంధించిన ప్రాజెక్టులకు మామూలుగానే మొండిచెయ్యి చూపించారు. ఆ పుష్కర నుంచి ఒక కాలువ తవ్వి ఏలేరుకు కలిపితే అక్కడ్నుంచి చెరువులద్వారా కొన్ని లక్షల ఎకరాల వ్యవసాయం చెయ్యవచ్చని కొంతమంది నిపుణులు చెప్తున్నారు. అటువంటి ప్రతిపాదన నీటిపారుదలకు సంబంధించి ఏమీలేవు.

ప్రైవేటు, ప్రభుత్వ రంగాలలో ఉన్న చిన్న ఉద్యోగులకు ఇళ్ళు కట్టుకోవడానికి ప్రభుత్వ భూముల్ని నామమాత్రపు ధరకివ్వమని గతంలో చెప్పాము. ప్రభుత్వభూమి లక్షల ఎకరాలు ప్రతి జిల్లాలోనూ ఉన్నప్పుడు ఆ పేదవాళ్ళకి చిన్న చిన్న స్థలాలు నామమాత్రపు ధరకి కేటాయించండి. వాళ్ళు ఇళ్ళు కట్టుకుంటే వారి ఆర్థికస్థితి బాగుంటుందని చెప్పాము. అప్పుడు ఆ ప్రభుత్వం ఏమందంటే మేము ఇళ్ళే కట్టించి ఇస్తామని రాజీవ్ స్వగృహ అని పెట్టారు. ఆ రాజీవ్ స్వగృహలో డబ్బులు పెట్టిన వారందరూ ఇరుక్కుపోయారు. సగం, సగం డబ్బులు కట్టారు. ప్రాజెక్టులు లేదు. లక్ష, లక్షా డెభై అయిదువేలు, రెండు లక్షల రూపాయలు కట్టినవాళ్ళు ఆ ఇళ్ళు పూర్తికాక డబ్బులు మాకు తిరిగి ఇవ్వమంటే, డబ్బులు వెనక్కి ఇవ్వము. ఇళ్ళు ఎప్పుడు పూర్తయితే అప్పుడు తీసుకోవడమే అన్నారు. ఆ సమస్యను ఆరోజు మాతోపాటు తెలుగుదేశంపార్టీ చాలా తీవ్రంగా

విమర్శించింది. ఈ రోజు దానికి పరిష్కారంలేదు. గృహనిర్మాణం అనగానే పేదవాళ్ళ ఇళ్ళకు సంబంధించే మాట్లాడుతున్నారు. అంతేకానీ ఈ గృహనిర్మాణ పథకంకిందకు రాని ప్రైవేటు సంస్థలోని దిగువ మధ్య తరగతిలో ఉన్న ఇళ్ళకు సంబంధించి ఏం చేస్తారు? ఇక రాజీవ్ స్వగృహ అంశాన్ని ఏ విధంగా నిర్వహిస్తారు? దానికి బడ్జెట్‌లో కేటాయింపులేమీ లేవు. ఇప్పుడు ఆ పథకం ఏమైంది? అందులో లక్షలు కట్టిన వాళ్ళకు ఎవరు బాధ్యత వహిస్తారు? ప్రభుత్వం బాధ్యత వహించాలి కదా. దానికి సమాధానంలేదు. ఇప్పటికైనా నేను కోరేదేమిటంటే ఈ ఇళ్ళు కట్టించి ఇచ్చే భేషజాన్ని వదులుకుని ఇళ్ళస్థలాలు వాళ్ళకు కేటాయిస్తే వాళ్ళు ఓపిక ఉన్న మేరకు ఇల్లు కట్టుకుంటారో, కమ్మరిపాకలు వేసుకుంటారో వాళ్ళ పాట్లు వాళ్ళు పడ్తారు. దిగువ తరగతి, మధ్యతరగతి వాళ్ళకు స్థలాలు నామమాత్రపు ధరకివ్వండి. వాళ్ళు హౌసింగ్ సొసైటీలు ఏర్పాటు చేసుకోవడాన్ని ప్రోత్సహించి, ఆ సొసైటీలకు మీరు స్థలాలు కేటాయించాలనే ప్రతిపాదన ఉండాలని నేను కోరుతున్నాను.

అలాగే నాలెడ్జ్ సొసైటీలగురించి చాలా చెప్పారు. కానీ పాఠశాలలలో కంప్యూటర్ విద్య ఆగిపోయి ఏడాది దాటిపోయింది. కంప్యూటర్ పాఠాలు చెప్పే ఉపాధ్యాయులను తొలగించారు. నాలెడ్జ్ సొసైటీ నిర్మిస్తామని చెప్తే అది గాలి కబుర్లు అవుతుంది తప్ప ఇంకోటికాదు. ఆ కంప్యూటర్ ఉపాధ్యాయులందర్నీ తిరిగి నియమించాలని మేము కోరుతున్నాం.

అదే విధంగా సంక్షేమ పథకాలకు ఆధార్ అనుసంధానం చేయడం గురించి ఇందాక చర్చకుకూడా వచ్చింది. నిపుణులు చెప్పింది ఆధార్‌కు బొటనవేలు కానీ, ఐరిస్ కంటిపాపకు సంబంధించికానీ ఏదో ఒకటి పెట్టుకుని ఉన్నారు. కార్మికులు అత్యధికంగాగల భారతదేశంలో మార్జిన్ ఆఫ్ ఎర్రర్ 15 శాతముంటుంది. అంటే వాళ్ళ చేతులమీద ఉండే గీతలు అరిగిపోయినందువల్ల బయోమెట్రిక్ బొటనవేలు తేడా గుర్తించేదానిలో 15శాతం మార్జిన్ ఆఫ్ ఎర్రర్ ఉంటుంది. అంటే మన రాష్ట్రంలోని నాలుగు కోట్ల జనాభాలో 15 శాతమంటే 60 లక్షలమందివి ఎర్రర్ ఉంటుంది. అంటే ఓవర్‌ల్యాప్ అయితే వాళ్ళందరికీ చెల్లింపులు జరగవు. ముఖ్యంగా మనమిచ్చే సంక్షేమ పథకాలు పేదవాళ్ళకిస్తాము. కాబట్టి ఆధార్ అనుసంధానం ప్రాక్టికల్‌గా 15, 20శాతం మందికి సంక్షేమ పథకాల నుంచి దూరం చేస్తుంది. ఇది నిపుణులు చెప్పిన విషయం. వాళ్ళ చేతులు బాగుంటే సైద్ధాంతికంగా కనబడవచ్చు. మోటపనిచేసేవాళ్ళ చేతుల్లో గుర్తు కనబడనప్పుడు అది ఎలా పనిచేస్తుంది? ఐరిస్ గుర్తింపులోకూడా 5శాతం మార్జిన్ ఆఫ్ ఎర్రర్ ఉంటుంది. కాబట్టి చౌకధరలదుకాణాలకు వెళ్తే నీ వేలు ముద్రలు ఇక్కడ రికార్డు అవడంలేదు, నీకు రేషన్ రాదంటే వాళ్ళు ఎవరికి చెప్పుకోగలరు? కాబట్టి ఇది ఎక్కడికి దారితీస్తుంది? ప్రజల సంక్షేమాన్ని దూరం చేయడానికి దారితీస్తుంది.

అలాగే రాజధానికి రూ.3,000కోట్లు కేటాయించామన్నారు. కానీ ఈ మధ్య టైమ్స్ ఆఫ్ ఇండియా పేపర్‌లో చదివితే రాజధాని నిర్మాణాన్ని ఉచితంగా సింగపూర్ కంపెనీవాళ్ళు చేస్తారు. కానీ వాళ్ళకి 10,000 ఎకరాలు ప్రభుత్వం కేటాయించాలని అడుగుతున్నారని ఉంది.

శ్రీ అంగర రామమోహన్: రాజధానికి 7,000 ఎకరాలే కదా.

శ్రీ ఎం.వి.యస్ శర్మః రాజధానికి 38,000 ఎకరాలు కేటాయించారు. దానికి ముఖ్యమంత్రిగారు నారాయణగారిని అభినందించారు. టైమ్స్ ఆఫ్ ఇండియాలో ప్రచురితమైన వార్త తప్పయితే ప్రభుత్వం ఖండించాలి. ఇంతవరకూ ఖండించలేదు.

మ. 12.50

MR. DEPUTY CHAIRMAN: On the Floor of the House, the Municipal Minister has made a statement. మొత్తం ఉన్నది 33వేల ఎకరాలు. అందులో 16వేల ఎకరాలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రోడ్లుకు సరిపోతుంది. 7వేల ఎకరాలు కాగ్నిజెంట్‌కి ఇవ్వడానికి సరిపోతుంది. మరో 7 వేల ఎకరాలు మిగిలి ఉంటుంది. 10వేల ఎకరాలని పేపర్‌లో రావడం అవాస్తవం. చాలా పొరపాటు. Categorically, it is a statement.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, 33 వేల ఎకరాలలో 7వేల ఎకరాలు మాత్రమే రాజధాని నిర్మాణం జరుగుతుంది. రోడ్లు, డ్రైనేజీ మొదలగునవి పోగా, రైతులకు మూడవ వంతు ఇస్తున్నాము. ఎకరానికి 4వేల గజాలు ఉంటే రైతులకు1450 గజాలు ఇస్తున్నాము. పేపర్‌లో వచ్చిన వార్త కూడా అవాస్తవం.

శ్రీ ఎం.వి.యస్ శర్మ ః అధ్యక్షా, మీరు చెబుతున్నది, నేను అడుగుతున్నది అది కాదు. నేను భూ పంపకాల జోలికి పోవడం లేదు. నా పాయింట్ ఏమిటంటే రాజధాని నిర్మాణం కోసం ఒక బృందానికి అప్పగించాము. సంబంధిత బృందంవారు రాజధానిని, కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను వారు ఉచితంగా నిర్మించేటట్లు, కొంత స్థలాన్ని వాళ్లకు ఇచ్చే విధంగా పేపర్‌లో వచ్చింది. ఎకరాల సంఖ్యలో తేడాలు ఉండవచ్చుకాని, సింగపూర్ కంపెనీ మనకు రాజధాని ఉచితంగా నిర్మించి ఇస్తుంది అనే దానిని ఆయన ఖండించలేదు. మరి అలాంటప్పుడు రూ.3,198కోట్లు రాజధాని నిర్మాణానికి కేటాయించారంటే దేనికి ఖర్చుపెడతారనే వివరం గురించి నేను అడుగుతున్నాను. Let them come with a clear statement, CRDA ఏం చేస్తుందనేది చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః శర్మ గారు దయచేసి ముగించండి.

శ్రీ. ఎం.వి.యస్ శర్మః అనుమానం నివృత్తి చేసుకోవడానికి అడుగుతున్నాను సార్. రూ.3,198కోట్లు ఎందుకు కేటాయించారనేది అడుగుతున్నాము. చెప్పాలి కదా. We are asking for clarity. అందులో తప్పేం లేదు కదా. వెనకబడిన తరగతులకు సంక్షేమం అని రాసినదానిలో కాపులకు రూ. 100కోట్లు, బ్రాహ్మణులకు రూ.35కోట్లు అని పెట్టారు. వెనకబడిన తరగతులలో ఈ రెండు ఆ చాప్టర్‌లో ఎందుకు పెట్టారో నాకు అర్థం కాలేదు. అలా అయితే ముందున్న తరగతులు ఏవని నాకు అనుమానం వస్తోంది. వేరే బ్రాహ్మణ సంక్షేమం,కాపుల సంక్షేమం అని పెట్టుకోండి. వెనకబడిన తరగతుల సంక్షేమం అని పెట్టడం అనేది సరైనది కాదు. కులంతో నిమిత్తం లేకుండా ఆర్థికంగా వెనకబడిన వారి సంగతి ఏమిటి? పెద్దకులంలో పుట్టిన పాపాన ప్రభుత్వం వారికి ఏ సహాయం అందించకూడదా? ప్రభుత్వం ఒక్కొక్క కులం గురించి ఒక్కొక్క సారి మాట్లాడే బదులు నిజంగా సామాజికంగా వెనకబడిన కులాలు ఏమిటి? ఆర్థికంగా వెనకబడిన తరగతులు ఏమిటి? కులంతో నిమిత్తం లేకుండా ఆర్థికంగా వెనకబడిన వారికి ఏం చేయదలచుకున్నారనేది చెబితే ఐక్యత వస్తుంది తప్ప, బ్రాహ్మణులకు ఇచ్చామంటే ఎలా? వైశ్యులు

అడిగితే ఏం చెబుతారు? రాజులు అడిగితే ఏం చెబుతారు? రాజులలో కూడా పేదవారున్నారు కదా. ఈ విధానం తగువులు పెంచేదిగా ఉంది తప్ప యూనిఫై చేసేదిగా ఉండదు. ఎప్పుడో శ్రీ కర్పూరి ఠాకూర్ గారు బీహార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెట్టిన ఫార్ములా ప్రపంచవ్యాప్తంగా అంగీకరించబడింది. ఆర్థికంగా వెనకబడిన వాళ్లకు నిధులలో 3శాతం కేటాయిద్దామని ఆ ఫార్ములాలో చెప్పడం జరిగింది. అటువంటిది ఏమైనా అమలు చేయడానికి ప్రయత్నించండి. చివరిగా మేము చాలా రోజులనుండి అడుగుతున్న విషయం విద్యావిధానం. ప్రాథమిక విద్యకు, ఉన్నత విద్యకు కేటాయించామన్నారు. సంతోషం. ఇందులో ఏ భాగానికి ఎంత ఖర్చు పెడతారో తెలియదు. కానీ ఇబ్బందుల్లో ఉన్నది సెకండరీ విద్య. ప్రపంచ బ్యాంకు కూడా సెకండరీ విద్య గురించి రాష్ట్రప్రభుత్వానికి కాషన్ ఇచ్చింది. నైపుణ్యం లేని విద్యవలన మనకు ఏ ఉపయోగం ఉండడం లేదు. ఈ నైపుణ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం వారు చర్యలు తీసుకోవాలన్నారు. కానీ సెకండరీ విద్యకోసం కేటాయింపులు పెంచలేదు. దానిలో చాలా కాంప్లికేషన్స్ ఉన్నాయి. సెంట్రల్ సిలబస్, స్టేట్ సిలబస్, ఎంసెట్ ఉండాలా లేదా అనే వివాదాలు అన్నీ సెకండరీ విద్య చుట్టూ తిరుగుతున్నాయి. వీటన్నింటినీ పరిష్కరించడానికి మేము గతంలో ప్రభుత్వానికి సూచించాము. ఎడ్యుకేషన్ కమిషన్ ఒకటి నియమించండి. ఈ బడ్జెట్ సందర్భంగా అటువంటి ప్రకటన ఏమైనా చేస్తారేమోనని చూశాము, కానీ చేయలేదు. కనీసం ఇప్పుడైనా విద్యావిధానం పట్ల ఒక సమగ్రమైన వైఖరి తీసుకోవడానికి వీలుగా ఎడ్యుకేషన్ కమీషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రకటన చేయాలని నేను కోరుతున్నాను. మొత్తం మీద ఈ బడ్జెట్ ఆశల్ని, హామీలను చూపించేదిగా ఉంది కాని, నమ్మకం కలిగించే దిశగా దీనిలో ఔట్‌లుక్ లేదని నేను భావిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పి.జె చంద్రశేఖర రావు: ముందుగా బడ్జెట్ లక్ష్యాలను నిర్ధారించుకునే క్రమంలో మహనీయుడు డా.బిఆర్.అంబేద్కర్ యొక్క ఆశయాలు, ఆలోచనలు మాకు స్ఫూర్తిని ఇస్తున్నాయని ఆర్థిక శాఖా మంత్రిగారు ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయం. అయితే ఫ్రెంచ్ విప్లవంలో ఉన్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఆధారంగా సంపద అన్ని వర్గాలకు సమానంగా పంచడం అనే సూత్రాన్ని డా.బిఆర్.అంబేద్కర్ గారు చాలా శక్తివంతంగా ఆర్థిక రంగంలో సామాజిక రంగంలో వారు అనేకరకాలైన రచనలు, వ్యవస్థీకృతమైన పద్ధతులలో ఋజువు చేసిన ఘనులు. అయితే స్ఫూర్తిగా వారి యొక్క ఆలోచనలు తీసుకున్నారేగాని, అంశాల వారీగా, కేటాయింపులవారీగా వచ్చినప్పుడు గత 8 నెలలుగా మనం చేసినటువంటి ఖర్చులుగాని, కేటాయింపులు గాని, మనం ఆశిస్తున్న భవిష్యత్తు సామాజిక అంచనాలకు సంబంధించినటువంటి విషయాలలో ఆ స్ఫూర్తి కొరవడిందని చెప్పడానికి చింతిస్తున్నాను. అధ్యక్షా, ఈ మొత్తం బడ్జెట్ 14వ ఆర్థిక సంఘం యొక్క సిఫార్సుల ప్రభావం, అలాగే కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి చేసిన వాగ్దానాలు, ఆ వాగ్దానాలకు సంబంధించిన కేటాయింపులు వాళ్ల బడ్జెట్‌లో లేకపోవడం అనేది ఒక ప్రత్యేక పరిస్థితి. వర్షాభావ రీత్యా దాదాపు 300లకు పైగా మండలాలు కరువు పరిస్థితి ఎదుర్కొన్న నేపథ్యంలో హుద్ హుద్ తుఫానులో దాదాపు రూ. 70వేల కోట్లు నష్టం వచ్చిన ఈ రాష్ట్ర భౌతిక, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. దీనిలో రూ. 1లక్షా, 13వేల కోట్ల రూపాయల బడ్జెట్‌లో వనరుల సమీకరణ గురించి సంబంధించిన అంశాలు ఏమిటి? వ్యవసాయం నుండి ఎంత? పరిశ్రమల నుండి ఎంత? సర్వీసెస్ నుండి ఎంత అనేటటువంటి క్లారిటీ లేదు. ఈ మూడు రంగాలలో ఉన్న Prospectus భవిష్యత్తు దృష్టి చాలా బలహీనంగా ఉందని వారి ప్రసంగంలో గాని బడ్జెట్ పేపర్స్‌లోగాని ప్రకటించడం జరిగింది. బలహీనమైన పరిస్థితుల నుండి బలమైన బడ్జెట్‌ను ఆశించడం అనేది ప్రజలకు చేసిన వాగ్దానాలు అమలు జరగడం లేదనేది ఒక ఇండికేషన్ కూడా

దీనిలో కనపడుతోంది. నేను ప్రధానంగా మనవి చేసేదేమంటే మన రాష్ట్రానికి సంబంధించినటువంటి వాగ్దానాలు గాని, ప్రభుత్వం చేసిన వాగ్దానాలు గాని, ఎన్నికల వాగ్దానాలు గాని వీటన్నింటినీ అమలు చేసేందుకు కావాల్సిన వనరులు కాని, ఆదాయం గాని వీటన్నింటినీ పరిశీలన చేసినప్పుడు ఇది ఏ ఏ దశలో ఏ ఏ మేరకు తీసుకుపోతామనే దానికి సంబంధించి ప్రభుత్వానికే స్పష్టత లేకుండా ఉన్న పరిస్థితులలో నేను ఈ సందర్భంగా కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకువస్తాను. గత ఏడాది ఎస్సీ. ఎస్టీ కేటాయింపులలో అధికభాగం ఖర్చు చేయకుండానే ఉండిపోయాయి. మరలా ఈ ఏడాది రూ. 2000 కోట్లకు పైగా కేటాయించారు. మొత్తం అంశంలో రూ.1లక్షా13వేలకోట్ల రూపాయలలో 2/3వ వంతు నాన్‌ప్లాన్‌కు, 1/3వ వంతు ప్లాన్‌డ్ బడ్జెట్‌కు కేటాయించారు. అన్నం ఉడికిందో లేదో తెలుసుకునేందుకు ఒక్క మెతుకు పట్టుకుంటే తెలుస్తుంది. అలాగే, ఒక బడ్జెట్‌లో ప్లాన్, నాన్‌ప్లాన్ కు ఉండాల్సిన నిష్పత్తిని బట్టే మొత్తం తెలుస్తుందనే విషయం ఆర్థిక సామాన్య సూత్రాలు తెలిసినవారికి ఎవరికైనా అవగతమవుతుంది.

మ. 1.00

రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రభుత్వం అంచనాలు, ఖర్చు వ్యవహారం అంతా చూసినట్లయితే నాన్ ప్లాన్, ప్లాన్ బడ్జెటులో ఉన్న ఈక్వేషన్‌కు ఇది ఉదాహరణగా ఉన్నట్లు కనిపిస్తుంది. దీనిని గత సంవత్సరంలో ఉన్న నాన్ ప్లాన్, ప్లాన్ బడ్జెటుతో పోల్చుకున్నప్పుడు ఈ సంవత్సరంలో ఉన్న బడ్జెటు ఈక్వేషన్ ఇంకా ఎక్కువగా ఉంది. ఎక్కడైతే రెండు 50 శాతం 50 శాతంగా ఉంటాయో అది పర్వాలేదు అంటారు. అదే 40 శాతం 60 శాతంగా ఉంటే, దానిని మంచి బడ్జెట్ అంటారు. కాని ఇక్కడ 1/3 ఏమో ప్లాన్ బడ్జెట్ 2/3 నాన్ ప్లాన్ బడ్జెట్ ఉన్నప్పుడు పరిస్థితి ఆశాజనకంగా ఉంటుందని నేను చెప్పడం జరిగింది. బడ్జెట్ వారిగా అంకెలవారిగా చెప్పడానికి మీరు ఇచ్చిన సమయము తక్కువగా, కాబట్టి నేను పూర్తి వివరణ చెప్పడం లేదు. కానీ మొత్తం బడ్జెట్‌లో కేంద్రప్రభుత్వం నుంచి రావలసినటువంటి నిధులు ఉన్నాయి. ఏదో విధంగా దానిని సంతరించుకునే విధంగా ఉన్నటువంటి పరిచయాలనుబట్టి, స్నేహాన్నిబట్టి, రాజకీయాలనుబట్టి తీసుకోగలుగుతామనే ఒక విశ్వాసం ప్రభుత్వంలో కనబడుతుంది.

రెండవది పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యము(పి.పి.పి). వాళ్లు Infrastructure గానీ, పరిశ్రమలు గానీ Foreign Direct Investments కానీతీసుకురాగలుగుతామనే విశ్వాసం కూడా ప్రభుత్వంలో మనకు కనబడుతుంది. దీనికి మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు రాజధాని నిర్మాణానికి సంబంధించి గానీ , పోలవరం నిర్మాణానికి సంబంధించి గానీ మనకు ఉన్నటువంటి మిషన్స్, మోర్స్, ఉన్నాయో వీటన్నింటికి కావలసినటువంటి ఇన్‌వెస్ట్‌మెంట్‌కి సంబంధించి ప్రభుత్వం ఒక ఆశాజనకమైన దృక్పథంతో ఉన్నది. కేంద్రప్రభుత్వంలో ఆనాటి ప్రధానమంత్రిగారు, ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి వారు, ఈనాడు ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్నటువంటి వారు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మిగతా రాష్ట్రాలతోపాటుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. నేను ఇది ప్రధానమంత్రిగారు ఇచ్చిన ప్రసంగంలో చూసి చెబుతున్నాను. I have listened very carefully to the views expressed by the Leader of Opposition i.e Sri. Arun Jaitley Garu and all the other Members who have spoken especially those who belong to Andhra Pradesh. The Home Minister has already mentioned the specific steps our Government will take to address the concerns of all regions of the State. Particularly I would like to make few further announcements in this regard, first for the purpose of Central Assistance, Special Category Status will be extended to the successor State of Andhra Pradesh comprising of 13 districts including four districts of Rayalaseema and three districts of Northern Costal Andhra

Pradesh for a period of five years. అంటే ఆనాడు ఉన్నటువంటి ప్రధానమంత్రిగారు కానీ, ప్రతిపక్షంలో ఉన్న వాళ్లు కానీ, మన ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన ఎం.పిలు గానీ వారందరూ ఖచ్చితంగా అభిప్రాయ పడిందేంటంటే రాష్ట్రం విభజించబడిన నేపథ్యంలో కేంద్రప్రభుత్వం నుంచి మనకు ప్రత్యేక హోదా రాకపోతే మనం Level Playing field లోకి ఎన్ని కుస్తీలు పడినా రాలేమనేది అందరూ కూడా ఆమోదించిన వాస్తవం. అయినప్పటికీ ఖచ్చితంగా మెన్షన్ చేసినఅంశాలైన రాజధానికి సంబంధించిన విషయంలో కాని, పోలవరానికి సంబంధించిన విషయంలో కానీ కేంద్రప్రభుత్వం మొండి చేయి చూపిస్తున్న సందర్భంలో, రాష్ట్రప్రభుత్వం బడ్జెటులో వాటికి బండిసున్నాలు చూపిస్తున్నారు. ఈ ప్రభుత్వం తమ రాజకీయ అవసరాలకోసం, రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వం మీద ఈగ వాలకుండా కాపలాగాసే కర్తవ్యంతో ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేయడానికి దోహదపడే పరిస్థితి ఉందని నేనీ సందర్భంగా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. రాజకీయంగా ప్రభుత్వంవారికి ఎత్తులు, జిత్తులు, పొత్తులు ఏమైనా ఉండనివ్వండి, మనమందరం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రజలకు సంబంధించి కేంద్రప్రభుత్వం చేసిన వాగ్దానాలు, చట్టాలు అమలు పరిచే విధానంలో ఇది మీ పార్టీకో, ప్రభుత్వానికో సంబంధించినది కాదు. మొత్తం ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ సంబంధించిన సమస్య. దీనిని సాధించుకోవడం అనేటువంటిది, ఈ బడ్జెటులోనే కాదు, రాబోయే 5 నుంచి 10 సంవత్సరాలలో కూడా ఈ కేంద్రప్రభుత్వం నుంచి మనకు రావలసినటువంటి దానిని మనం సాధించుకోవడంలో ఏ మాత్రం విఫలమైనా, ఏమాత్రం ఇగో ఫీలైనా, ఏమాత్రం అతిశయంతో వ్యవహరించినా.........

నేను అనేటువంటిది ముఖ్యమంత్రిగారు చెబుతుంటే నాకు భయం వేస్తుంది. ముఖ్యమంత్రిగారు ఏ చిన్న విషయాన్ని కదిలించినా సరే నేను 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశాను, 10 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నాను, నేను ఒక బిగ్ ఫైటర్‌ని, ఎట్టి రాజకీయ పరిస్థితులలోనూ నా లాంటి రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి ఇప్పటివరకు రాజకీయాలలో ఎవరు లేరని ఆయన అతిశయంగా ఫీలు అవుతున్నారు. వినయం నేర్చుకోండి, వినయంతో స్నేహితులను గెలుచుకోండి, శత్రువులతో కూడా సహకారం సాధించుకోగలిగేటువంటి చాకచక్యాన్ని పెంచుకోండని నేను మనవి చేస్తున్నాను. మీ యొక్క అతిశయం గానీ, లేదు అనేటువంటి భావం గాని ప్రజాస్వామ్యంలో కుదరదు. అది శ్రీ కృష్ణ దేవరాయలో లేదా ఎవరైనా రాజుల వ్యవహారంలోగాని వారు నేను అంటే కుదురుతుంది గానీ, ఈ ప్రజాస్వామ్యంలో నేను అనేటువంటి ధోరణి అప్రజాస్వామికం. ప్రజలకు నష్టం కలిగించే విషయం. కాబట్టి ఈ అంశాలను కేంద్రం నుంచి సాధించే విషయంలో మీరు, మేము అందరం ఒకటిగా ఉండి కేంద్రంపైన వత్తిడి తీసుకురావలసిన విషయంలో మీరు దూరంగా ఉండండి, నేను చూసుకుంటాను అనేటువంటి ధోరణి సరైనది కాదని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, సభ్యులు పి.జె. చంద్రశేఖర్‌గారు ముఖ్యమంత్రిగారిని అపార్థం చేసుకున్నారు. నాకు అపార అనుభవం ఉంది, దాంతో కేంద్రం నుంచి నిధులు తీసుకువస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పారు. దానిని నేను అన్న అహంభావంతో ప్రవర్తిస్తున్నాడు అనడం తప్పు.

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారంటే నాకు కూడా చాలా అభిమానమే. ఆయన చాలా కష్టపడతారు. బాగా పని జరిగే వరకు వారు వెంట పడతారు. అటువంటి వ్యక్తికి ఇటువంటి అభిప్రాయాలు వస్తున్నాయని నేను చింతించడం తప్పితే, అదేదో ఆయన మీద స్కోరు చేద్దామని కాదు. ముఖ్యమంత్రిగారు మొన్న గవర్నరు గారి ప్రసంగం మీద ధన్యవాదములు తెలియజేసేటప్పుడు,ఆయన ఈ శాసన పరిషత్తులో రెండు గంటల పాటు మాట్లాడారు. ఆయనచేసిన ప్రసంగాన్ని గౌరవనీయ మంత్రిగారు పరిశీలించవలసిందిగా నేను కోరుతున్నాను. నేను దాని ఆధారంగా చెబుతున్నాను తప్పితే ఏదో రాజకీయంగా చెప్పడం లేదు. రాజకీయంగా, ఫిలాసఫికల్‌గా ఐడియోలాజికల్‌గా we are apart, and that is a different thing కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము, బడ్జెటు, ముఖ్యమంత్రి, మంత్రులు అందరు ఇక్కడ నిర్వహించవలసిన పాత్ర వేరు, మనకు ఉన్నటువంటి పాత్రవేరు. నేను ఆ దృష్టితో ఈ విషయాన్ని చెబుతున్నాను. మిగతా ఎనిమిది రాష్ట్రాలకు ప్రత్యేకహోదా ఉన్న దగ్గర, పరిశ్రమలకు పన్నుల్లోగాని, కస్టమ్స్‌లో గాని, ట్రాన్స్‌పోర్ట్‌లోగాని,ఆదాయపన్నులోగాని, ఇన్వెస్టిమెంటు టాక్స్‌లోగాని కన్‌సెషన్స్ వంద శాతం ఇవ్వడం జరిగింది. నేను ముందు ఉన్న 7 సిస్టర్ స్టేట్స్ గురించి మాట్లాడడంలేదు. జమ్ము–కాశ్మీర్ గురించి అసలు మాట్లాడడం లేదు. ఇటీవల ప్రభుత్వం కన్సిడర్ చేసినటువంటి హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వాటి గురించి నేను చెబుతున్నాను. పరిశ్రమలన్నీ ఆ రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. అక్కడ ఉద్యోగాలు వచ్చాయి, అభివృద్ధి జరిగింది. అదే రకమైన పరిస్థితిని ఇక్కడ తీసుకువస్తామని చెప్పి, ఆ జిల్లాలకు ఇచ్చిన ప్యాకేజీని రాయలసీమకు, ఉత్తరాంధ్రకు ఇస్తామని స్పెసిఫిక్‌గా మెన్షన్ చేశారు. కేంద్రప్రభుత్వం చేసిన వాగ్దానం మేరకు వాటిని తీసుకురావడంలో మనం ఎందుకు వెనకబడుతున్నాము, రాష్ట్రప్రభుత్వం పెట్టిన ప్రతిపాదనలు ఏమిటి? మీరు చేసినదేమిటి అన్న విషయాలను స్పష్టంగా ప్రజల ముందు పెట్టాలి, సభలో పెట్టాలి, ప్రభుత్వం మీద వత్తిడి తీసుకురావాలి. ఈ నేపథ్యంలో పద్నాలుగవ ఆర్థిక సంఘం చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకుని,అది రద్దయి, నీతి ఆయోగ్ వచ్చిన పరిస్థితులలో ఎన్‌డిసి కూడా అనుమానాస్పదమైన పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయింపులు ఎలా ఇవ్వాలి. పన్నులలో మీకు మినహాయింపు ఇచ్చేశాము, తాంబూలాలు ఇచ్చేశామని కేంద్రప్రభుత్వం అంటే ఆఖరుగా లెక్కలు వేసినప్పుడు ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. గతంలో మనకు వచ్చిన బెనిఫిట్ కంటే, గ్రాంట్స్‌కంటే, లోన్స్ కంటే, సహాయం కంటే నిరుడు ఈ విధంగా 1.2 శాతం తక్కువ వస్తుందని చెప్పారు.

మ. 1.10

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం నుంచి అదనంగా special category status, ప్రత్యేక ప్యాకేజీలు ఇవన్నీ తెచ్చుకోవలసిన పరిస్థితులలో 14 వ ఆర్థిక సంఘం ఇచ్చినటువంటి రెకమెండేషన్ మేరకు మనకు గతంలో ఇచ్చినటువంటి వాటి కంటే కూడా మినహాయించి ఇస్తున్నటువంటి ప్రత్యేక పరిస్థితులలో ఈ పరిస్థితి రాష్ట్రప్రభుత్వానికి రాష్ట్రానికి, రాష్ట్రప్రజలకు తీవ్రమైన కష్టం కలిగించేటువంటి పరిస్థితులలోనే దీనిని సమర్థించుకోవడానికే కాకుండా, దీని నుంచి బయట పడటానికి ఏమి చేయాలి ? నేను మీకు మనవి చేయునది ఏమనగా–– ఆర్థిక వ్యవస్థ గురించి కొద్దిగా తెలిసినవాళ్లు ఏవరైనా ఉండనివ్వండి. మొత్తం ప్రపంచం లో మన ప్రధానమంత్రి గారు Make in India అని అన్నారు. ఈ Make in India ని అనుసరించి మన ముఖ్యమంత్రిగారు కూడా వెళుతున్నారు. No Make in India, నేను దయచేసి చెబుతున్నా రిజర్వ్ బ్యాంక్ గవర్నరు గారు Make in India పనిచేయదు, Make for India పనిచేస్తుంది. దాని కోసం పని చేయాలని చెప్పడం జరిగింది. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ చెప్పినటువంటి విషయాన్ని

మీకు మనవి చేస్తున్నాను. ఎందుకు చెప్పానంటే.. యూరోపియన్ యూనియన్ దేశాలలో గానీ అభివృద్ధి చెందినటువంటి దేశాలలో గానీ ఎగుమతులను వాళ్లు స్వీకరించడం లేదు. వాళ్లదగ్గర కొనుగోలు శక్తి లేదు. వారి ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. వాళ్లు అప్పులలో పడిపోయారు. మనం ఇక్కడ తయారు చేసినా కూడా కొనేవాళ్లు ఎవరూ లేరు. మీరు ఆశించిన దానికి మార్కెట్ లేదు. కానీ 128 కోట్ల జనాభా కలిగినటువంటి భారతదేశం that itself is a big market. ఈ 128 కోట్లలో ఉన్నటువంటి ప్రజల యొక్క మార్కెట్‌ను స్ట్రీమ్‌లైన్ చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. కేంద్రప్రభుత్వం చేసే పద్ధతులు వేరే ఉన్నాయి. మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ప్రజలకు కొనుగోలు శక్తిని పెంచాలి. కొనుగోలు శక్తిని పెంచాలంటే ప్రజలకు భూమిని పెంచాలి, ప్రజలకు వేతనాలు పెంచాలి. పబ్లిక్ expenditure చేయాలి. రోడ్లు వేయాలి, పరిశ్రమలు పెట్టాలి, బస్సులు వేయాలి. ఈ రకంగా ఆదాయాలు ప్రజలకు వచ్చినప్పుడు వాళ్లు మళ్లీ తిరిగి ఖర్చు పెట్టినప్పుడు, తిరిగి వచ్చినప్పుడు మార్కెట్ ఏర్పడిన పరిస్థితులలో వచ్చేటటువంటి దానిని ప్రక్కన పెట్టి ఇక్కడ ప్రజల కొనుగోలు శక్తితోగానీ లేదా ఇతర..

Sir, I am taking care of the time. Further I have 10 minutes of time Sir. I do not want to bargain with you.

నేను మనవి చేస్తున్నది ఏమనగా -- ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలలో exports, imports లో బిజినెస్‌లో, ఇండస్ట్రీస్‌లో , అగ్రికల్చర్ లో వస్తున్నటువంటి మార్పు యొక్క ప్రభావాన్ని మన యొక్క బడ్జెట్ కేటాయింపులు, బడ్జెట్ ఆలోచనలు ఆ దృష్టిలో తీసుకోలేదు. కేంద్రప్రభుత్వం మనకు ఇచ్చినటువంటి వాగ్దానాల మీద ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ పెట్టడంలో ప్రభుత్వం చాలా వెనుకబడి ఉండడంతో మాలాంటి వాళ్లందరకూ భయం కలుగుతున్నది. ఈ ప్రభుత్వం కొంపలు ముంచుతుందేమో, కేంద్రం ఇష్టమైనటువంటి వాటిని సాధించుకోవడంలో వాళ్ల రాజకీయ మైత్రిని అడ్డం పెట్టుకొని ప్రజలకు నష్టం జరిగే విధంగా వ్యవహరిస్తారేమో అనేటువంటి సందేహం ఈ రోజున కలుగుతుంది. అధ్యక్షా మేము ఎప్పుడు జనంలో తిరుగుతూనే ఉంటాము. జనంతోనే మీటింగులు పెట్టుకుంటాము. మొన్ననే మంత్రిగారి Constituency లో మూడు రోజులు ఉండి వచ్చాను. ప్రజలతోటి ఉంటాము. గుడిసెలో ఉన్న వాళ్ల దగ్గరకి , పనివాళ్ల దగ్గరకు, కార్మికుల దగ్గరికి, రైతుల దగ్గరకు వెళతాము. ప్రజలలో ప్రభుత్వం మీద సంశయాలు ప్రారంభంమయ్యాయి అనేటువంటి విషయాన్ని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా మా మీద మీరు దాడి చేయవచ్చు, మమ్మల్ని విమర్శించవచ్చు. కానీ అసలైనటువంటి ప్రజాస్వామ్య శక్తులు ప్రజలలో ఎవరైతే ఉన్నారో వాళ్లలో వస్తున్నటువంటి విషయాలను మీరు గమనించలేకపోతే కష్టమవుతుంది. తరువాత రాష్ట్రానికి నష్టం కూడా జరుగుతుంది. దానిని దయచేసి దృష్టిలో పెట్టుకోమని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అలాగే, Special Development Package ప్యాకేజి ఏమిటి? రాయలసీమకు, ఉత్తరాంధ్రా జిల్లాలకు ఇవ్వవలసిన ప్యాకేజి ఏమిటి? అసలు ల్యాండ్ వల్ల ఉపయోగం ఏమిటి? మన రాష్ట్రంలో ఎంత ల్యాండ్ ఉన్నది? మన దగ్గర వివరాలు ఉన్నాయి. దీంట్లో 33శాతం ఉండవలసిన అడవులు 23 శాతానికి పడిపోయాయి. For each one degree of rise in temperature, production ఒక మిలియం టన్నులకు ప్రభావం కలుగుతుందని శాస్త్రీయంగా ఋజువయ్యింది. ఒక శాతం అడవి ఉండవలసిన చోట ఆ అడవి తక్కువ అయితే 0.01 శాతం టెంపరేచర్ పెరుగుతుంది. పది శాతం గ్యాప్ ఉన్నటువంటి దానిని ఏ విధంగా అడవులను పెంచబోతున్నాము అన్న దాని మీద ప్రణాళికలు గానీ దాని కేటాయింపులు గానీ లేనటువంటి పరిస్థితి ఉంది.

వ్యవసాయయోగ్యమైనటువంటి భూమి తగ్గిపోతున్నది. నా దగ్గర రిపోర్టు ఉన్నది. "A study made by NGO" అనే పుస్తకాన్నీ మా రైతు సంఘాలు మేము అందరము కలసి చేసాము. 13 జిల్లాలలో ఎక్కువ భూభాగం పంటలకు అనువైనటువంటి భూభాగం పంటలకు కాకుండా ఇతర అవసరాలకు వినియోగిస్తున్నది. శ్రీకాకుళం జిల్లాలో 33 శాతం ఉన్నది. ఒక పది సంవత్సరాలలో వచ్చినటువంటి మార్పు గురించి చెబుతున్నాను. హైవేస్‌కి, ఇంజనీర్ కాలేజిలకు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్‌కి ఈ భూమిని వినియోగించడం జరిగింది. తరువాత రాయలసీమలోని కర్నూలు జిల్లాలో మాత్రమే ఈ రకమైనటువంటి ఏర్పాటు చేసారు. మొత్తం 13 జిల్లాలలో 7, 8 జిల్లాలలో వ్యవసాయయోగ్యమైనటువంటి భూమి వ్యవసాయేతర అవసరాలకు వినియోగించబడటంతో భూమి మీద భూమి యొక్క ప్రొడక్టివిటీ మీద తీవ్రమైనటువంటి ప్రభావం ఏర్పడినటువంటి నేపథ్యంలో నేను మీకు మనవి చేస్తున్నది ఏమంటే.. వ్యవసాయ విధానము, భూమి వినియోగము, భూ పంపిణి, ఒకటి దృష్టిలో పెట్టుకోండి ఈ రోజన మీరు చెబుతూ ఉన్నారు. కృష్ణా జిల్లా, గోదావరి జిల్లాలు లేకపోతే గుంటూరు జిల్లాలో 80 శాతం మంది కౌలు రైతులు ఉన్నారు. మీరు ఋణ మాఫీ చేసినా లేకపోతే ఇంకేదైనా చేసినా 80 శాతం మందికి ఇవి వర్తించడం లేదు. 80 శాతం మందికి ప్రయోజనం రావడం లేదు. మీరు రాజధాని కట్టేటప్పుడు కూడా కౌలు రైతులు తమ జీవనాధారం కోల్పోతున్న సందర్భంలో అసంఘటిత రంగ కార్మికులకు ఇస్తున్న రూ.2500లు ఇస్తున్న క్యాటగిరిలోనే వీళ్లను కూడా కలిపారు. ఈ విషయాన్నింటిని కూడా సామాజికమైనటువంటి imbalance క్రిందకు వచ్చినట్లయితే అది రాజధాని పేరుతో రానివ్వండి, పోలవరం పేరుతో రానివ్వండి దేనితో వచ్చినా కూడా ఇది సరైనటువంటి వ్యవహారం కాదు. ఈ దిశ, దశ మార్చవలసినటువంటి అవసరం ఉంది. కేటాయింపులు మార్చవలసి ఉన్నది. చేసిన కేటాయింపులు ఖర్చుపెట్టడం లేదు. నేను స్వయంగా పంచాయతీరాజ్ మినిష్టర్, లేబర్ వినిష్టర్‌తోటి గతంలో పనిచేసినప్పుడు ఇక్కడ మినిష్టర్స్ అందరూ సిఫారస్సులు చేస్తూంటారు. sanction చేస్తుంటారు. అది ఫైనాన్స్‌లో ఆగిపోయి ఉంటున్నది. అక్కడ నుంచి రాదు, ఇక్కడ పని కాదు. 18 నెలలు నుంచి జీతాలు రాలేదంటే ఏమి చెప్పాలి? Payment of Wages Act ప్రకారం పనిచేసిన తరువాత 10 రోజుల లోపు జీతం ఇవ్వకపోతే ఆ జీతం ఇవ్వనటువంటి వారిని జైల్లో పెట్టమని చట్టంలో ఉన్నది. ఆ చట్టాలను గవర్నమెంటు ఉల్లంఘిస్తున్నది. గవర్నమెంటులోనే వేతనాలు ఇవ్వడం లేదు. అక్కడ ఉన్నటువంటి సాధారణ అసిస్టెంట్ కమీషనరు, I.A.S ఆఫీసరును, ప్రిన్సిపల్ సెక్రటరీలను ఏమని అడగగలరు? ఏమన్నా నోటీసులను ఇవ్వగలుగుతారా? మీటింగుకు రమ్మని కోరగలుగుతారా? ఇటువంటి అస్తవ్యస్తమైనటువంటి పరిపాలనా పద్ధతులు ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడనటువంటి విధానాలను అమలు చేస్తూ బడ్జెట్‌లో ఉన్నటువంటి కేటాయింపులు చాలా ఘోరంగానూ, ప్రజలకు నష్టం కలిగించే విధంగానూ,ప్రభుత్వానికి అపకీర్తి తెచ్చే పద్ధతులలోను ఉన్నాయి కాబట్టి తిరిగి పరిశీలించి ప్రజానుకూలమైనటువంటి బడ్జెట్‌ని ప్రవేశపెట్టమని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను. with your permission నేను మీకు ఒక విషయాన్ని తెలియజేయాలనుకుంటున్నాను. ఈ special status కావాలనీ , ప్రత్యేక హోదా రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు కావాలనీ అలాగే, మా పార్టీ తరపున మా జిల్లా అనంతపురము జిల్లాలో ముఖ్యంగా మా పార్టీ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ గారు చేస్తున్నటువంటి ఆందోళనకు రాష్ట్ర ప్రభుత్వం వాళ్లకు ఆస్తి గానూ వాళ్లకు ఉపయోగపడే విషయంగానూ ప్రజల యొక్క అసంతృప్తిని తెలియపరిచే విధంగా భావించకుండా ఆయనను గత వారము రోజుల నుంచి అనంతపురం జైల్లో నిర్బంధించారు. ఇది నెగిటీవ్ మెసేజ్‌ని ఇస్తుంది. ప్రభుత్వాన్ని నేను కోరుతున్నదేమంటే

వెంటనే ఆ రకమైనటువంటి కేసులన్నింటిని ఉపసంహరించాలి. వాళ్ల మీద నాన్‌బేయిలబుల్ కేసు పెట్టారు. ఆ కేసులన్ని మళ్లీ వెనక్కు తీసుకోవాలి. మా పార్టీ రాష్ట్ర సెక్రటరీ రామకృష్ణగారు, ఇంకొంతమంది జిల్లానాయకుల మీద కేసులను బనాయించినారు. వీటిని వెంటనే ఉపసంహరించాలి. మేము ప్రభుత్వం యొక్క handsని strengthen చేసే విధంగా తీసుకున్నటువంటి చర్య కాబట్టి దీనిని ప్రత్యేకంగా చర్చించడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు చెబుతూ, సెలవు తీసుకుంటున్నాను.

మ. 1.20

శ్రీ అంగర రామ మోహన్ : (స్థానిక సంస్థల నియోజక వర్గం – పశ్చిమగోదావరి) అధ్యక్షా, బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తు న్నాను. ప్రస్తుతం రాష్ట్రం విడిపోయిన సందర్భంలో, అనేక క్లిష్ట పరిస్థితులలో ఈ రాష్ట్రాన్ని నవ్యాంధ్ర ప్రదేశ్‌గా, స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దాలనే సంకల్పంతో ఒక మంచి బడ్జెట్‌ని ప్రవేశ పెట్టిన సంఘటనను అందరూ ఒప్పుకుని తీరవలసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద విభజన ప్రభావం పడిందని అందరికీ తెలుసు. అయినా కూడా ఈ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకి, పేదలకి, పెద్దపీట వేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు మేమందరం గర్వపడుతున్నాం. ఇప్పుడున్న పరిస్థితు లలో ఈ రాష్ట్రంలోని పేదరికాన్ని రూపు మాపాలని, ఎంతోమంది పేదరికంలో ఉన్న విషయాన్ని కూడా మనం గమనిస్తున్నాం. అందుచేత ఈ రాష్ట్రప్రభుత్వం ఈనాడు 41 లక్షల కుటుంబాలకు ఆధార్ కార్డు లింకుతో పెన్షన్ సదుపాయాన్ని కల్పిస్తున్నది. మరొక 2 లక్షల మందికి కూడా పెన్షన్ సదుపా యాన్ని కల్పించాలని ఇదే సభలో ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. దీనికోసం దేశ చరిత్రలో ఏ రాష్ట్రం ఖర్చు పెట్టని విధంగా ఈ రాష్ట్రం పేదల కోసం ఖర్చుపెడుతున్న విషయం మనందరం కూడా గమనించాలని కోరుతున్నాను.

రాష్ట్ర జనాభాలో 17 శాతం ఉన్న ఎస్సీల కోసం పెద్ద ఎత్తున సుమారు రూ.2,200కోట్లు నిధులు కేటాయించింది. అలాగే ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ సదుపాయాలు, వారిని విద్యలో ఇతరులతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో స్టడీ సర్కిళ్ళను కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలనే సంకల్పంతో ఎస్సీ కార్పొరేషన్లను ప్రతిష్ట చేసి, 60 శాతం సబ్సిడీతో వారికి ఋణ సదుపాయం ఏర్పాటు చేయడం కూడా గొప్ప విషయంగా భావిస్తున్నాను. ఇది ఎస్సీల మీద ఉండే మంచి అభిప్రాయంగా ఈ ప్రభుత్వం భావిస్తోంది.

అదేవిధంగా, సుమారు 28 లక్షలు ఉన్న షెడ్యూల్డు ట్రైబుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, వారి త్రాగునీటి సంక్షేమం కోసం, గిరిజన మహిళల వివాహం నిమిత్తం రూ.50,000లు కేటా యించడం గొప్ప విషయంగా భావిస్తున్నాను. 60 సంవత్సరముల స్వాతంత్ర్యం తరువాత కూడా ఈరోజుకీ వారు త్రాగునీటికోసం, ఆరోగ్యం కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలనే ప్రతిపాదన చేయడం మేము మంచి విషయంగా భావిస్తున్నాము.

అదేవిధంగా బి.సి.లకోసం పెద్ద ఎత్తున బి.సి. ప్రణాళిక తీసుకురావాలనే ప్రభుత్వ ఆలోచ నతో ముందడుగు వేస్తున్న విషయం గమనిస్తున్నాము. ఈ రోజు రూ.3,200కోట్లు బి.సి. సంక్షేమం కోసం పెడుతూ, బి.సి. విద్యార్థులకు ఇతరులతో పోటీ పడే విధంగా స్టడీ సర్కిలును పెద్దఎత్తున

ప్రోత్సహించడం కూడా చాలా గొప్ప విషయంగా భావిస్తున్నాము. గత ప్రభుత్వంలో బి.సి. ఫెడరేష న్లను ఎన్నో పెట్టారు. కానీ, అవి అంతంత మాత్రంగా పనిచెయ్యడం, వాటి ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో ఉన్న నిధులు వారి జీతభత్యాలకే సరిపోకపోయేవి. ఈనాటి బడ్జెట్‌లో వారి ప్రతిష్టని పెంచే విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తు న్నాను. ఈ ప్రభుత్వం పెద్దఎత్తున బి.సి., ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కోసం సుమారు రూ.7,000కోట్లు ఖర్చు పెట్టే విషయాన్ని కూడా సభ్యులందరం గమనిస్తూ సంతోషిస్తున్నాము.

అలాగే, ఈరోజు రైతు ఋణమాఫీ కోసం గతంలో రూ.5,300కోట్లు కేటాయించడం, ఈరో జున రూ.4,300 కోట్లు కేటాయించడం చాలా సంతోషంగా ఉంది. ఒక ప్రక్క ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసినా కేంద్రప్రభుత్వ సహాయం లేకుండా రైతు ఋణమాఫీ జరగలేదు. 2008వ సంవత్సరంలో జరిగిన సంఘటనలలో 13 జిల్లాలలో పోల్చి చూసుకుంటే కేవలం రూ.6,500కోట్లు రైతు ఋణమాఫీ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు రాజు గారు చెప్పినట్లుగా మీరు ఏమీ చేయలేదు, అన్నీ మేము గతంలో చేశామని అన్నారు. 13 జిల్లాలలో రూ.1300కోట్లు ఇచ్చారని గౌరవ సభ్యులు గ్రహించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. రాష్ట్రం ఎన్ని ఒడిదుడుకులలో ఉన్నా, రైతు ఋణమాఫీ అమలుచేయడం సభ్యులు గమనించాలని కోరుతున్నాను. మరొక ప్రక్క రైతుల ఆత్మహత్యలు జరగకూడదని ప్రయత్నం చేస్తూ, మరొక ప్రక్క ఆత్మహత్యలు జరిగితే, వారికి ఎక్స్‌గ్రేషియాగా రూ.5 లక్షలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయాన్ని మన మందరం గమనించాలని కోరుతున్నాను. ఈ విధంగా సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున చేస్తున్న సంగతిని గమనించాలని కోరుతున్నాను. పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం 4 కిలోల నుంచి, 5 కిలోలకు చేసిన విషయం మనం గమనించాలని కోరుతున్నాను. అదేవిధంగా పండగకు సంబంధించి చంద్రన్న పథకం క్రింద సుమారు రూ.300కోట్లు ఖర్చు పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కు తుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు సొబగుగా దీనిని విమర్శించడం, మన్నుతో దీనిని పోల్చడం సరికాదు అధ్యక్ష.

రాజధాని నిర్మాణాన్ని మనం చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ నిర్మాణంలో అనేక రాజకీయ పార్టీలు అక్కడ భూములను ఇవ్వడంలో రైతులను రెచ్చగొట్టినా, వాటిని పట్టించుకోకుండా, రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దాదాపు 33,000 ఎకరాలను ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ఇది దేశ చరిత్రలో గొప్ప విషయంగా భావిస్తున్నాను. రాజధాని అంటే, కేవలం ఒక సెక్రటేరియట్‌ని, ఒక ఎడ్యుకేషన్ సెంటర్‌ను పెట్టుకోవడం కాదు. అక్కడ ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, ఇంత భూమిని తీసుకోవడం, ఇందులో ప్రభుత్వ ఆధీనంలో ఉన్నది కేవలం 7,000 ఎకరాలని మనమందరం భావించాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఇందులో కేవలం 10,000 ఎకరాలు సింగపూర్‌కి ఇస్తున్నామని అపోహ సృష్టించాలని గౌరవ సభ్యు లకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా రాజధాని నిర్మాణాన్ని త్వరగా చేయాలని మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అందుకోసం బడ్జెట్‌లో రూ.3,168కోట్ల నిధులు కేటా యించడం కూడా చాలా సంతోషంగా ఉంది.

గ్రామీణ నీటి సరఫరా కోసం, గ్రామీణ పేదల కోసం సుమారు రెండు లక్షల గృహాలను నిర్మించాలని, అనేక ఇతర కార్యక్రమాల కోసం సుమారు రూ.900కోట్లు కేటాయించడం, గొప్ప విషయంగా అందరూ భావించాలని కోరుతున్నాను. ఎన్నికల వాగ్దానంలో ఈ ప్రభుత్వం పేదవారి

కోసం ఏమేమి చెప్పిందో వాటన్నింటిని సాధ్యమైనంతవరకూ చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. అలాగే ఎక్కడైనా అవకతవకలు జరుగుతున్నాయని గత ప్రభుత్వంలో కూడా ఋజువు అవుతున్నాయి. అయినా కూడా దీనిని ఒక పకడ్బందీగా జరుపుతూ ఈ హౌసింగ్ స్కీం పేదవారికి ఉపయోగపడే విధంగా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది. దానికనుగుణంగా ఈ ప్రభుత్వం సుమారురెండు లక్షల ఇళ్ళను నిర్మించడానికి ముందుకు వచ్చిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇందుకు డబ్బులు ఏ విధంగా సరిపోతాయని గౌరవ సభ్యులు శ్రీ బి. చంగలరాయుడు ప్రశ్నించారు. ఒక్కసారే కాకుండా, ఈ ప్రభుత్వం విడతల వారీగా పనులు చేసుకుంటూ, అందుకు అనుగుణమైన బడ్జెటును రూపొందిస్తుంది. ఒకేసారి రెండు లక్ష లకు సంబంధించి బడ్జెటులో నిధులు కేటాయించవలసిన అవసరం లేదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పేదవారి సంక్షేమం కోసం పెద్దఎత్తున ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఒక ప్రక్క సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాల పరంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంటుంది. ఈరోజు రహదారులకు, ఆర్ అండ్ బి రహదారులకు పెద్దఎత్తున ఈ ప్రభుత్వం చేస్తున్న చర్యలను అందరూ గమనించాలని కోరుతున్నాను.

పాఠశాల విద్యకోసం అందరికీ సమాన విద్యను అందించేందుకు అందరికీ సమాన అవ కాశాలు కల్పించేందుకు, అందరికీ ప్రాధాన్యతను కల్పించేందుకు ఈప్రభుత్వం సుమారు రూ.15,000కోట్లు, ఉన్నత విద్యకోసం రూ.3,000కోట్లు ఖర్చుపెట్టేందుకు ఈ ప్రభుత్వం గొప్పగా పనిచేస్తోందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. విద్య పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న ఏకైక లక్ష్యం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

పుష్కరాలకి కూడా ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను కేటాయించి అన్ని శాఖలను ముందస్తుగానే సిద్ధం చేసిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అందుకోసం సుమారు రూ.య1400కోట్లను కేటాయించిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ పుష్కరాలను ప్రత్యేకంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఈ నిర్ణయాలను గౌరవ ప్రతిపక్ష సభ్యులు అందరూ అభినందించాలి. ఈ క్లిష్ట ప రిస్థితులలో అన్ని నిర్ణయాలను తీసుకుంటూ, కేంద్రప్రభుత్వంతో కొన్ని ఇబ్బందులు కలిగినా, దాని మీద ఒత్తిడి తెచ్చి, తప్పనిసరిగా ప్రత్యేక వనరులు కానీ, రాష్ట్రానికి ఇచ్చే సదుపాయాల విషయంలో దెబ్బలాడి అయినా మనము తెచ్చుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారి హయాములో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కృతనిశ్చయంతో ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని, నిజాయితీగా అభివృద్ధి చేయడానికి, ఆర్థిక వనరులను పెంపొందించడానికి కృషి చేస్తున్న విషయాన్ని మీరందరూ గమనించాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ, నాకు ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 1.30

శ్రీ మేకా శేషుబాబు : (స్థానిక సంస్థల నియోజక వర్గం – పశ్చిమగోదావరి) అధ్యక్షా, ఈ రోజు ఈ బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు మీకు ధన్యవాదాలు

తెలియజేస్తున్నాను. అదేవిధంగా, ఈ రాష్ట్ర ప్రభుత్వం 2015–2016కు సంబంధించి, రూ.1,13,000 కోట్లకు అంచనాలు తయారు చేసి, బడ్జెట్‌ని సమర్పించడం జరిగింది. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు అనేక వాగ్ధానాలు చేసి, ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. ప్రజలకు గానీ, మహిళలకు గానీ, రైతులకు గానీ, నిరుద్యోగులకు సంబంధించి గానీ, ఉద్యోగాలకు సంబంధించి గానీ అనేక హామీలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అయితే, నేటి బడ్జెట్‌లో ఆ హామీలను గానీ, వాగ్దానాలను గానీ నిలబెట్టుకునే విధంగా కొంతలో కొంత కేటాయించినా, అన్ని విధాలా ఈ బడ్జెట్ సంతృప్తికరంగా లేదనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ రోజు మన రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా వ్యవసాయ రంగం మీదే ఆధారపడినటువంటి పరిస్థితి ఉంది. వ్యవసాయ రంగం బాగుంటే, అన్ని రంగాల్లోనూ బాగుండే పరిస్థితి ఉంటుందనేది మనందరం గతంలో కూడా చూడటం జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా రైతు సమస్యలు గానీ, కౌలు రైతుల సమస్యలు గానీ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో గానీ, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించే విషయంలో గానీ ఏ రకంగానూ ఈ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేయని పరిస్థితిని మనం చూశాము.

ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఋణమాఫీ చేయాల్సిన మొత్తం రూ.87,000 కోట్లు ఉంటే, కేవలం రూ.5,000 కోట్లు మాత్రమే గతంలో కేటాయించడం జరిగింది. ఈ రోజు చూసుకున్నట్లయితే, గుర్తింపు పొందిన కౌలు రైతులు అనేకమంది ఉన్నారు గానీ, వాళ్లందరికీ ఏ విధంగానూ సహాయమందడం లేదు. ఇంతకుముందే సభ్యులు శ్రీ పి.జె.చంద్రశేఖర రావు గారు మాట్లాడారు. రాష్ట్రంలో 80 శాతం మంది కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్న పరిస్థితి ఉంటే, వాళ్లకు కూడా న్యాయం చేయని పరిస్థితి మనకందరికీ తెలుసు. కౌలు రైతులను ఆధార్ కార్డుతో లింకు పెట్టి, వారు హైదరాబాదులో గానీ, మరోచోట గానీ ఉంటే వాళ్లెవ్వరికీ రుణమాఫీ వర్తింపచేయకుండా అన్యాయం చేసిన పరిస్థితి మనకందరికీ తెలుసునని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గతంలో లెవీ శాంక్షన్ విధానంలో 70 శాతం వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. ప్రస్తుతం ఈ లెవీ విధానం 25 శాతం కుదించారనే విషయం కూడా మనకందరికీ తెలుసు. మొన్న ఐకెపి ద్వారా ధాన్యాలు కొనుగోలు చేయడానికి గాను, మహిళా ఐకెపిలను ప్రారంభించడం జరిగింది. ఇవాళ చూస్తే, రైతులందరూ రూ.50 నుండి రూ.100కు తక్కువకు అమ్ముకునే పరిస్థితి ఉంది. 30, 45 రోజులు గడిచినా కూడా వాళ్ల ఖాతాల్లోకి డబ్బులు జమ కాని పరిస్థితి ఉందనే విషయం మనకందరికీ తెలుసు. ఒకవేళ వాళ్ల ఖాతాల్లో డబ్బులు పడినా, ఇదివరకే వాళ్లకు సంబంధించి ఋణాలున్నాయని, వాటి క్రింద చెల్లబెట్టుకుంటామని బ్యాంకు యాజమాన్యాలు కూడా చెబుతున్నారంటే, రైతులు ఎన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు, ఎన్ని రకాలుగా ఈ బ్యాంకులు గానీ, రాష్ర ప్రభుత్వం గానీ వాళ్లను ఇబ్బందులు పెడుతోందో మనకందరికీ తెలుసునని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగే, రైతులెవ్వరూ కూడా కొత్త రుణాలు తీసుకునే అవకాశం లేదు, ఇప్పటికే ఉన్న రుణాలపై వడ్డీల భారం పడుతున్న పరిస్థితి ఉంది. గతంలో తక్కువ వడ్డీకే బ్యాంకులు వ్యవసాయ రుణాలివ్వడం జరిగేది. రుణాలు చెల్లించక డిఫాల్టు కావడం వల్ల, బ్యాంకులు 13, 14 శాతం

కాంపౌండ్ వడ్డీలు వేయడం వల్ల రైతులందరూ వ్యవసాయ రంగంలో ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, అదేవిధంగా మహిళా సమస్యలు చాలా ఉన్నాయి. మహిళలకు సంబంధించి, రూ.14,000 కోట్లు రుణాలున్నా, వాళ్లందరికీ ఖాతాల్లో డబ్బులు జమ చేయకుండా, మేము అధికారంలోకి వస్తున్నాము, మీరెవ్వరూ రుణాలు కట్టవద్దని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆనాడు ఎన్నికలప్పుడు చెప్పడం జరిగింది. కానీ, ఆ విషయాన్ని గమనిస్తే, మహిళలకు సంబంధించి ఒక్క రూపాయి కూడా రుణాల క్రింద చెల్లించనే లేదు. ఈ బడ్జెట్లో కూడా వాళ్ల కోసమంటూ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. గతంలో మహిళా పొదుపు సంఘాలన్నీ చాలా చక్కగా నడిచే పరిస్థితి ఉండేది. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలెవ్వరికీ బ్యాంకులు కొత్తగా రుణాలు ఇచ్చే పరిస్థితి లేదు. వాళ్లకు సంబంధించినటువంటి పొదుపు సొమ్ము నుండి, వాళ్లు చెల్లించాల్సిన రుణాలను బ్యాంకులు జమ చేసుకుంటున్న పరిస్థితిని ప్రస్తుతం మహిళా పొదుపు సంఘాలు ఎదుర్కొంటున్నాయనే విషయం మనకందరికీ తెలుసు. ప్రస్తుతం మహిళా సంఘాలన్నీ నిర్వీర్యమైపోయాయి. అటువంటి పరిస్థితుల్లో మహిళా సంఘాలకు ఇచ్చినటువంటి మాటని నిలబెట్టుకునే విధంగా, మహిళా సంఘాల డ్వాక్రా రుణాలన్నీ రద్దు చేయాలని, అవసరమైతే ఈ బడ్జెట్‌లోనే వారి రుణాలన్నీ మాఫీ చేసేందుకు అవసరమైన కేటాయింపులు చేస్తారని ప్రతిఒక్కరూ ఎదురుచూడటం జరిగిందనే విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇకపోతే, గృహ నిర్మాణానికి సంబంధించి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావొస్తున్నా కూడా, పాత రుణాలేవీ చెల్లించకపోగా, కొత్త ఇళ్లు ఎక్కడా కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఇళ్లు లేక ప్రజలందరూ కూడా అనేక రకాలుగా ఇబ్బందులుపడుతున్న పరిస్థితుల్లో, గృహ నిర్మాణానికి గాను రూ.897 కోట్లు మాత్రమే ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించడం జరిగింది. ఈ రోజు లక్షలాది మంది గృహనిర్మాణం చేసుకోవడానికి ఎదురు చూస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉంది. అటువంటి పరిస్థితుల్లో యుద్ధ ప్రాతిపదికన ఈ గృహ నిర్మాణానికి సంబంధించిన నిధుల్ని కేటాయించి, వాళ్లందరికీ మేలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ రోజున కరెంటు, పెట్రోలు, డీజిల్ ధరలు కేంద్ర ప్రభుత్వం తగ్గించినా గానీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పెంచడం వల్ల వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా రంగాలపై దాని ప్రభావం పడుతోందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాష్ట్రం విడిపోయిన పరిస్థితుల్లో, ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో పెట్రోలు, డీజిల్ వంటి వాటి మీద నాలుగైదు రూపాయలు వ్యాట్ ట్యాక్స్ వేయడం జరిగింది. వ్యాట్ టాక్సులు తగ్గించి, ప్రజలందరికీ పెనుభారం లేకుండా చూడాల్సిన పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను. అవసరమైతే పెట్రోలు, డీజిల్ ధరలు తెలంగాణా ప్రాంతంలో ఏవిధంగా ఉన్నాయో, మన ఆంధ్రప్రదేశ్‌లోనూ అదేరకంగా ఉండేలా చూడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే, గతంలో రాష్ట్రం విడిపోయినప్పుడు, ఏ రకమైన చట్టాలు కేంద్ర ప్రభుత్వం చేయడం జరిగిందో, ఆ చట్టాలను అమలు చేయడంలోనూ, రాష్ట్రానికి రావాల్సినవి సాధించుకోవడంలోనూ మనమందరం వైఫల్యం చెందామనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఈ రోజు మనకందరికీ తెలుసు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, కేంద్రం నుండి రావాల్సినటువంటి

వాటాలు మనకు రాలేని పరిస్థితి ఉంది. ఇవి ఎందుకు రావడం లేదు? ఎన్నికలప్పుడు తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీలు రెండూ పొత్తులతో రాష్ట్రంలో పోటీ చేసిన పరిస్థితి ఉంది. అటువంటి పరిస్థితుల్లో మనకు కేటాయింపులు ఎందుకు జరగలేదు, దేనివల్ల జరగలేదు? అవసరమైతే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి, అన్ని రాజకీయ పక్షాల సహకారం తీసుకుని, రాష్ట్రానికి రావాల్సిన వాటిని సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని కోరుతున్నాను.

అలాగే, డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి ఎన్టీఆర్ స్వజల ధార అనే కార్యక్రమం కొత్తగా చేపట్టడం జరిగింది. కానీ, ఈ రోజు ఎన్నో గ్రామాల్లో చూస్తే, గతంలో బైర్రాజు ఫౌండేషన్ గానీ, నాంది ఫౌండేషన్ గానీ, అలాగే దాతలిచ్చినటువంటి వాటికే బోర్డులు మార్చి, ఎన్టీఆర్ స్వజల ధార అనే కార్యక్రమాన్ని చేపడుతున్నారే తప్ప, కొత్త పథకాలు చేపట్టడం ప్రభుత్వానికి ఆచరణ సాధ్యంగా లేదనే విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. అనేకచోట్ల, గ్రామీణ ప్రాంతాల్లో డ్రింకింగ్ వాటర్ స్కీములున్నాయి. అవన్నీ ఎక్కడా సరైన విధానంలో నడవడం లేదు. మొన్నటివరకు ఇసుక లేదనే ఉద్దేశంతో, ఫిల్టర్ పాయింట్స్ కూడా బాగు చేయించలేని పరిస్థితి ఆయా గ్రామాల్లో నెలకొందని తెలియజేస్తున్నాను.

మరోవైపు జిల్లా పరిషత్తులు, జిల్లా పరిషత్తు స్కూళ్లు, హౌసింగ్‌కు సంబంధించి, పంచాయతీరాజ్‌కు సంబంధించి ఎన్నో పోస్టులు ఈ రాష్ట్రంలో ఖాళీగా ఉన్నాయి. పాఠశాలల్లో కనీసం అటెండర్లు, స్వీపర్లు కూడా లేని పరిస్థితి రాష్ట్రంలో ఉంది. కార్యాలయాల్లో కనీసం సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు కూడా లేని పరిస్థితి ఉంది. అటువంటి పోస్టులన్నీ భర్తీ చేయాలి. కార్పోరేట్ స్కూళ్లకు వెళితే, అక్కడ అన్ని రకాల సౌకర్యాలుండే పరిస్థితి ఉంది. రాష్ట్రంలో 1500 నుండి 2000 వరకు ఉన్న జిల్లా పరిషత్తు స్కూళ్లలో ఉద్యోగాలివ్వలేని పరిస్థితుల్లో మనమున్నాము. అటువంటి పరిస్థితుల్లో పాఠశాలల్లో ఉద్యోగాలు భర్తీ చేసి, మౌలిక సౌకర్యాలు కూడా కల్పించవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వంపైన ఉంది. అధ్యక్షా, అంతేకాకుండా, గతంలో బాబు వస్తే, జాబు వస్తుందని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు హామీలివ్వడం జరిగింది. ప్రభుత్వ రంగంలో ఏవైతే ఉద్యోగాలున్నాయో, వాటిని భర్తీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకుని, మౌలిక వసతుల కల్పనే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కూడా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మరోవైపు పోలవరం ప్రాజెక్టు ఇంకా పూర్తికాకముందే, మేము పట్టిసీమ ప్రాజెక్టుని పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు మీద మీరు దృష్టి పెట్టకుండా, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు మీరు ముందుకు తీసుకురావడం జరుగుతోందని ఈ సందర్భంగా అడగదల్చుకున్నాను. గోదావరికి వరద వచ్చినప్పుడు, లిఫ్ట్‌లతో నీరు తోడుకుంటామంటున్నారు. గోదావరికి వరద రావడమంటూ జరిగితే 40, 45 రోజులు వరద వస్తుంది. ఆ తరువాత, ఈ పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము వల్ల ఉపయోగం ఏమిటో ఒక్కసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

మ. 1.40

అటు తూర్పు గోదావరి జిల్లాలో కాని, ఇటు పశ్చిమ గోదావరి జిల్లాలో కానివ్వండి ఇప్పటికే వంతులవారీ విధానంలో ఆ పంట పొలాలకు నీళ్లు అందించడం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాలలో అనేక రకాలైన ఇబ్బందులున్నాయి. ఇటువంటి పరిస్థితులలో ఆ రెండు జిల్లాకు నష్టం జరిగే విధంగా ఈ పట్టిసీమ ఎత్తిపోతల పథకం రావడమనేది ఆ రెండు జిల్లాల రైతాంగం జీర్ణించుకోలేకపోతున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా, చేనేత కార్మికులకు కాని, కుల వృత్తులు చేసుకునే వారికి సంబంధించిన ఋణాలన్నింటిని రద్దు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు గతంలో చెప్పడం జరిగింది. ఈరోజు బడ్జెట్‌లో చూస్తే, చేనేత కార్మికులకు సంబంధించి కాని, బి.సి. కార్పోరేషన్‌కు సంబంధించి కాని, కుల వృత్తులు చేసుకునే వారి ఋణాలన్నింటిని మాఫీ చేస్తానని చంద్రబాబు నాయుడు గారు గతంలో చెప్పి ఈరోజు ఈ బడ్జెట్‌లో వాటికి సంబంధించిన కేటాయింపులు కూడా నామమాత్రంగానే ఉండడమనేది చాలా దారుణమైన విషయం. పశ్చిమ గోదావరి జిల్లాలో చేపలు, రొయ్యల చెఱువులు ఉన్నాయి. చేపలు, రొయ్యలకు సంబంధించి సరైన మార్కెటింగ్ సౌకర్యాలు లేక వాళ్లందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాటికి సంబంధించి బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోవడమనేది ఒకసారి ఆలోచించాల్సిన విషయమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అనేక చోట్ల ఎయిర్‌పోర్టులు, సీపోర్టులు నిర్మిస్తామని రాష్ట్ర ప్రభుత్వం అనేకసార్లు చెప్పడం జరుగుతోంది. వాటికి సంబంధించి బడ్జెట్‌లో ఏ విధమైన కేటాయింపులు చేశారనే విషయాన్ని ఒకసారి సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏదేమైనా, బడ్జెట్‌లో రూ.1.13 లక్షల కోట్లు ఏదైతే పెట్టారో ఆ బడ్జెట్ అంతా అంకెలకే పరిమితం కాకుండా, ఏదో కేటాయింపులు చేశామని కాకుండా, ఇప్పుడు సభ్యులు శర్మ గారు కూడా చెప్పడం జరిగింది. ఈ మొత్తాలన్నింటిని ఆర్థిక శాఖ విడుదల చేసే విధంగా నూటికి తొంభై ఐదు శాతం నిధులు విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని శాఖలకు ఏ విధమైన కేటాయింపులు చేశారో వాటన్నింటిని కూడా ఆచరణలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఏదేమైనా సరే, కూడు, గుడ్డ, నీడ, విద్య, వైద్యం మొదలైన సౌకర్యాలన్ని ఉన్నాయి. ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ వంటి కార్యక్రమాలు కానివ్వండి, ఆరోగ్యశ్రీ కార్యక్రమాలు కానివ్వండి, గృహ నిర్మాణ కార్యక్రమాలు కానివ్వండి, విద్య విషయంలో కానివ్వండి, గతంలో కంటే ఈ బడ్జెట్‌లో పెద్ద పీట వేసే విధంగా ఆలోచించాల్సిన పరిస్థితి ఉంది. కాని, అటువంటి విషయాలలో ప్రభుత్వం ఆలోచన చేయలేదు. అటువంటి విషయాలలో ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : ఈ సభ తిరిగి రేపు ఉదయం 10.00 గంటలకు సమావేశమవుతుంది. అంతవరకు వాయిదా వేయడమైంది.

(Then, the House adjourned at 1-43 p.m. to meet again on Wednesday, the 18th March, 2015 at 10.00 a.m.)

---